





ఆషాడ సందర్భంగా ఆదివారం గొల్కొండలో బోనాల వేడుకలు

హైదరాబాద్ వార్త



# మెట్రో రెండో దశ డిపిఆర్‌పై కేంద్రం సందేహాలు

## -అనుమతుల జారీ మరింత జాప్యం

హైదరాబాద్, జూన్ 29 ప్రభాతవార్త

హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశకు అనుమతి రావడం మరింత ఆలస్యమయ్యేలా ఉంది. కేంద్రానికి పంపిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) అనుమతి లభిస్తుందని ఆశించిన రాష్ట్ర ప్రభుత్వానికి మరికొంతకాలం ఎదురుచూపులు తప్పేలా లేవు. హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఏఎంఎల్) పంపిన డీపీఆర్‌లో కొన్ని సాంకేతిక లోపాలను కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఎత్తిచూపడమే ఈ జాప్యానికి కారణమని తెలుస్తోంది. పుణే మెట్రోకు అనుమతిచ్చిన కేంద్రం, హైదరాబాద్ మెట్రోపై మాత్రం నోరు మెదపలేదు. ప్రస్తుతం హైదరాబాద్ మెట్రో కారిడార్లపై మూడు కార్ ట్రైన్లు నడుస్తున్నాయి. రోజుకు సుమారు 5లక్షల మంది ప్రయాణిస్తున్నారు. ట్రైన్లు చాలక కిక్కిరిసిపోతున్నాయి. ఎల్అండ్‌టి సంస్థ అదనపు బోగీలు, ట్రైన్లను అందుబాటులోకి తేవాల్సి ఉంది. కానీ డీపీఆర్‌లో దీనిపై స్పష్టతలేదని సమాచారం. అలాగే ఎస్పివై ట్రైన్లు ఎల్అండ్‌టీ నెట్ వర్క్‌పై నడిస్తే విద్యుత్ టారిఫ్, రవాణా చార్జీలు ఎంత ఉంటాయనేది స్పష్టంగా తెలియాలి. ఇలాంటి సేవల వల్ల ఎల్అండ్‌టీకి పరోక్షంగా లాభం కలుగుతోంది. కానీ ఎస్పివై మాత్రం ఆ ఖర్చులు చెల్లించాల్సి ఉంటుంది. డిపీఆర్‌లో స్పష్టత లేకుండా ప్రాజెక్టు ప్రారంభమయ్యే అవకాశం లేదని కేంద్రం రాష్ట్ర ప్రభుత్వానికి తేల్చి చెప్పినట్లు సమాచారం. మెట్రో రెండో దశలో ప్రతిపాదిత 5 కారిడార్లలో కలిపి 76.4 కి.మీ మేర చేపడుతున్న మెట్రో ప్రాజెక్టుకు అసలు రూ.24,269 వేల కోట్లు ఖర్చవుతుందా ? డీపీఆర్‌లో పేర్కొన్నట్టు 2028లోగా ఆయా మార్గాల్లో 7.96 లక్షల మంది ప్రయాణిస్తారా ? అనే సందేహాలను లేవనెత్తినట్లు సమాచారం. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత మెట్రో రైలు రెండో దశకు శ్రీకారం చుట్టింది. ఇందులో పార్ట్–ఏ కింద నాగోల్–ఎయిర్పోర్టు (కారిడార్4) 36.8 కిమీ, రాయదుర్గ్–కోకాపేట్ (కారిడార్5) 11.6 కిమీలు, ఎంజీబీఎస్–చాంద్రాయణగుట్ట (కారిడార్6) 7.5 కిమీ, మియాపూర్–పటాన్‌చెరు (కారి



డార్7) 13.4 కిమీ, ఎల్బీనగర్–హయత్‌నగర్ (కారిడార్8) 7.1 కిమీ కారిడార్లను ప్రతిపాదించారు. ఈ మేరకు హెచ్ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి పర్యవేక్షణలో రూపొందించిన డీపీఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం అమోదించాక కేంద్రానికి సమర్పించారు.

**కి.మీకి రూ.318కోట్ల అంచనా వ్యయం**

రెండో దశ విస్తరణలో కిలో మీటరుకు నిర్మాణ అంచనా వ్యయం రూ. 318 కోట్లు. పరిస్థితుల ప్రకారం ఇందులో కొంత హెచ్చుతగ్గులూ ఉంటాయని డీపీఆర్‌లో పేర్కొన్నట్టు తెలిసింది. బెంగళూరులో కిమీకి రూ.373 కోట్ల నుంచి రూ.569 కోట్ల వరకు, చెన్నైలో రూ.619 కోట్ల నుంచి రూ.756 కోట్ల వరకు, ముంబైలో రూ.543 కోట్ల నుంచి రూ.1,492 కోట్లతో పనులు చేపట్టారని.. ఎలివేటెడ్ మెట్రో, డిజైన్, ఇన్నోవేషన్‌తో హైదరాబాద్‌లో తక్కువ ఖర్చుతో మెట్రో రెండో దశ పనులు చేపట్టే అవకాశం ఉందని వివరించినట్లు సమాచారం. 2017 నుంచి 2024 అక్టోబర్ వరకు మొదటి దశలోని 3 కారిడార్లలో 63.40 కోట్ల మంది ప్రయాణించారని, మెట్రో రెండో దశ 2028లోగా పూర్తి చేస్తే.. 2 దశల్లో కలిపి రోజుకు దాదాపు 10 నుంచి 12 లక్షల మంది వరకు ప్రయాణించే అవకాశం ఉందన్నారు.

# వైభవంగా ఫలారంబండ్ల ఊరేగింపు

## -పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్

బేగంపేట జూన్ 29(ప్రభాతవార్త)

సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహాకాళి అమ్మవారి ఆషాడ బోనాల జాతరకు ఆదివారం అంకురార్పణ అమ్మవారి ఆలయంలో ఘటోత్సవం ఎదుర్కోలు కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, సనత్ నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ డాక్టర్ కోట నీలిమ, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావు, ఇతర ముఖ్య శాఖల అధికారులు ఈ సందర్భంగా అమ్మవారి ఆభరణాలకు పూజలు నిర్వహించిన పొన్నం నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈనెల 26న గోల్కొండ బోనాలతో ఆషాడ మాస బోనాలు ప్రారంభం అయ్యాయన్నారు. ఆదివారం శ్రీ ఉజ్జయిని మహాకాళి అమ్మవారి ఆలయంలో ఘటోత్సవాలు ఎదుర్కోలు కార్యక్రమంతో ఆషాడ బోనాల జాతరకు అంకురార్పణ జరిగిందన్నారు. జులై 1న బల్కంపేట ఎల్లమ్మ కళ్యాణం జరుగుతుందని జూలై 13 శ్రీ ఉజ్జయిని మహాకాళి అమ్మవారి ఆలయంలో బోనాలు ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి అన్నారు అలాగే 14వ తేదీన రంగం (భవిష్యవాణి) కార్యక్రమం అనంతరం అమ్మవారి ఊరేగింపు



ఘటోత్సవం ఎదుర్కోలులో పాల్గొన్న నేతలు

ఉంటుందని పొన్నం తెలియజేశారు. 20వ తేదీ లాల్ దర్వాజా సింహవాహిని బోనాలు జరుగుతాయి అన్నారు. జంట నగరాల్లో నెలరోజుల పాటు జరిగే ఆషాడ బోనాల ఉత్సవాలను నగర ప్రజలు ఘనంగా జరుపుకునేందుకు ప్రభుత్వం తరఫున అన్ని రకాలైన ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. చంట నగరాల పరిధిలో జరుగుతున్న ఆషాడ మాస బోనాలు ఉత్సవాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని పొన్నం కోరారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్ వెంకట్రావు ఫౌండర్ ట్రస్ట్ రమేష్, నార్త్ జోన్ డిసిపి రష్మీ పెరుమాళ్ ఎడిసి కృష్ణవేణి తదితరు శాఖల అధికారులు పాల్గొన్నారు. శ్రీ ఉజ్జయిని మహాకాళి అమ్మవారి ఆలయంలో పూజలు చేసిన ఎమ్మెల్యే తలసాని. సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహాకాళి అమ్మవారి ఆలయంలో ఆషాడ బోనాల జాతరలో భాగంగా ఘటోత్సవాలు ఎదుర్కోలు కార్యక్రమంలో సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ అమ్మవారి జాతర లో భక్తులకుఎలాంటి ఇబ్బందులు కలతకుండా ప్రభుత్వం ప్రతిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.

# కేసు..జైలు అంటూ అందినకాడికి దోచుకుంటూ..!

- రూ.లక్షల్లో వసూలూ చేస్తున్న నకిలీ అధికారుల
- తాజాగా 'హైడ్రా' పేరిట వసూళ్లు
- కీలకసంస్థలపైనే దృష్టి

అక్రమాలను వెతికిపట్టుకొని...



హైదరాబాద్, జూన్29, ప్రభాతవార్త:

అక్రమకలాపాలు సాగిస్తున్న వారు నిరంతరం భయపడుతూనే ఉండాలి. అసలు అధికారులే కాకుండా నకిలీ వాళ్లు సైతం ఆయా శాఖల అవతారలెత్తి విధులు నిర్వర్తిస్తున్నారు. ఒకటెండ్రా అన్ని శాఖలపై నకిలీలు పెత్తనం చేస్తున్నారనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. తాజాగా హైడ్రా పేరిట అక్రమార్కులను బెదిరించి దోపిడి చేయడంతో అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇలా ఎన్నో అక్రమాల్లో ఎవరు అసలు, ఫేక్ అని తెలుసుకోలేని దుస్థితి నెలకొంది. గత నెలలో జూబ్లీహిల్స్‌లో అక్రమ నిర్మాణం చేపట్టడంతో జీహెచ్ఎంసీ అధికారుల పేరిట పెద్దమొత్తంలో డిమాండ్ చేశారు. ఇటీవల షేక్‌పేటలో ఓ కబ్జాదారుడిపై రెవిన్యూ కార్యాలయం సిబ్బంది అంటూ అందినకాడికి దోచుకున్నారు. ఇలా ఎన్నో అక్రమాలు, అవినీతిపై నకిలీ అధికారులు కాకుండా కేసు, జైలు శిక్ష బెదిరిస్తూ బేరాసారాలతో సెటిల్మెంట్‌లు చేసుకుంటున్నారు. దీంతో రూ.లక్షల్లో అవినీతి సొమ్ము చేతులు మారుతున్నాయి. చర్యలపై శాఖల అధికారులు పర్యటిస్తే 'మీవాళ్లకు ఇచ్చాను' సర్ అనడంతో పరువుపోతుందనే భయంతో వెనుదిరుగుతున్నారు. నగరంలో కొన్ని నెలలుగా ఈ తతంగం నడుస్తున్న ఎవరికీ వారు బహిరంగం చేయకుండా సైలెంట్‌గానే ఉంటున్నారు. ఏమైన చెబితే తమ అవినీతి ఎక్కడ బయట పడుతుందోనని తల్లడిల్లుతుందన్నారు.

**టౌన్‌ప్లానింగ్, రెవిన్యూ, పోలీస్ శాఖలే టార్గెట్...**

నకిలీ అధికారులు జీహెచ్ఎంసీ టౌన్‌ప్లానింగ్‌తో పాటు ఆయా విభాగాలు, రెవిన్యూ, పోలీసు శాఖలే టార్గెట్‌గా చేసుకుంటూ రెచ్చిపోతున్నారు. చిన్నపాటి అక్రమాలు ఉన్న వాలిపోయి బాధితులను తమదైన శైలీలో భయాభ్రంతులకు గురిచేస్తూ పెద్దమొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నారు. తాజాగా నార్సింగ్‌లో ఇళ్లు అక్రమంగా ఉందని, కూల్చేస్తామని బెదిరించడంతో వాచ్‌మెన్ నార్సింగ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నకిలీ అని తేలింది. అదేవిధంగా గత నెలలో నెలలో నెంబర్ కూడా లేని పోలీస్ స్టిక్కర్‌తో వచ్చి ఇద్దరు సినీపరిశ్రమకు చెందిన ఇద్దరిని కిడ్నాప్ చేసి బంగారం చైన్‌లు, విలువైన ఫోన్లను లాక్కున్నారు. రెండు నెలల క్రితం అంతటి భద్రత ఉన్న తెలంగాణ సచివాలయంలో నకిలీ ఉద్యోగుల బండారం వెలుగుచూసింది. గత నెలలోనే ట్రాఫిక్ పోలీసులను బెదిరించి లైసన్స్, ఆర్సీలతో బలవంతంగా బైక్‌ను తీసుకొని పరారయ్యారు. ఏడాది క్రితం ఆర్టీఏ అధికారుల పేరిట వాహనదారులకు సేవల పేరిట మోసాలకు పాల్పడ్డారు. ఇలా ఎన్నో శాఖల్లో నకిలీ అధికారుల అవినీతి రాజ్యమేలుతోంది. అధికారులు అప్రమత్తంగా లేకపోతే మరెన్నో తెలియకుండానే అవినీతి ఖాతలో పేర్లను నమోదు చేస్తారని పలువురు అధికారులు సూచిస్తున్నారు. ఫేక్ అధికారులని ఏమైన డౌట్‌లు ఉంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచిస్తున్నారు. అక్రమాలపై ఎవరైన అధికారులు వస్తే ప్రభుత్వం ఇచ్చిన ఐడీ కార్డులు కనిపిస్తాయని, చలాన్‌లు రాస్తే సంతకాలతో కూడిన రిసిప్ట్‌లను గుర్తించాలని పేర్కొంటున్నారు.

## రంగప్రవేశంలో రక్తికట్టించిన సోదరీమణులు స్మృతి సిరిమారెడ్డిలు



స్మృతి, సిరిమారెడ్డి సోదరీమణుల కూచిపూడిరంగప్రవేశంలో దృశ్యం

రవీంద్రభారతి, జూన్ 29 ప్రభాతవార్త :

శ్రీశారదా నృత్యనికేతన్ ఆధ్వర్యంలో గురు శైలజప్రసాద్ చిన్నారి శిష్యురాల్లు స్మృతిరెడ్డి, సిరిమారెడ్డిలు రవీంద్రభారతి ప్రధాన మందిరంలో రాత్రి కూచిపూడి రంగప్రవేశంలో అట్టహాసంగా తమ అద్భుత నాట్య పరిణతి, ప్రతిభను చాటిచెబుతూ ఆద్యంతం రక్తికట్టించారు. చిన్నారుల కేవలం నృత్యంలోనే కాకుండా చదువు, క్రీడల్లో గొప్పగా రాణిస్తుండడం విశేషం. స్మృతి, సిరిమాలు తమ కూచిపూడి రంగప్రవేశ ప్రదర్శనను ముందుగా రంగపూజతో ప్రారంభించి రాగమాలికరాగం ఆదితాళంలో మైసూరు వాసుదేవాచార్య కీర్తన ప్రణమామ్యహం, శివస్తుతి, అన్నమాచార్య కీర్తన శ్రీమన్నారాయణ, నారాయణతీర్థ తరంగం నందనందన గోపాల, భామాకలాపం ప్రవేశధరువు, దేవి స్తుతి, బాలమురళీకృష్ణ తిల్లానా అంశాలను శృతిలయబద్ధంగా హావభావాలను ప్రదర్శిస్తూ చివరిగా మంగళంతో ముగించి ప్రతీఒక్కరి ప్రశంసలు, శుభాశీస్సులందుకోగా వాద్యసహకారంలో నట్టువాంగం గురు శైజలప్రసాద్; గాత్రం మంథా శ్రీనివాస్; మృదంగం శ్రీధరాచార్య; వయోలిన్ అనిల్‌కుమార్; తబలా శ్రీకాంత్; వేణువు రమణలు అద్భుతంగా అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చివరి ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, తెలంగాణ సంగీత నాటక అకాడమీ అధ్యక్షురాలు అలేఖ్య పుంజాల, మాజీ ఎమ్మెల్యే గణేష్‌గుప్తా, మాజీ డీజిపి ఆంజనేయరెడ్డి తదితరులు చిన్నారి కళాకారిణులు స్మృతిరెడ్డి, సిరిమారెడ్డిలకు శుభాశీస్సులందజేసి గురువు శైలజప్రసాద్‌ను అభినందించి ఘనంగా సత్కరించారు.

## నా ఫోన్, నా కుటుంబసభ్యుల ఫోన్లను ట్యాప్ చేశారు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మైనంపల్లి

పేట్ బషీరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త

నేను గతంలో బిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు నా ఫోన్, నా భార్య, గన్ మెన్, బామ్మర్ది ఫోన్‌ను ట్యాప్ చేశారని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఫోన్ ట్యాప్‌పై నిస్పక్షపాతంగా ఎంక్వైరి చేసి, నిందితులను కఠినంగా శిక్షించాలని అన్నారు. ఆదివారం దూలపల్లిలోని తన ఇంట్లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న జరిగిన ఒక న్యూస్ ఛానెల్ కార్యాలయం దాడి ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. బిఆర్ఎస్‌పై నిప్పులు చెరిగారు. ఇంకా గవర్నమెంట్ బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే ఉందని కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావులు భ్రమలో ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఒక చరిత్ర ఉంది. అనవసరంగా మా పార్టీని, మా ముఖ్యమంత్రిని రెచ్చగొట్టే మాటలు అంటే ఊరుకునేదిలేదు. ఇంకోసారి ఇలాగే ప్రవర్తిస్తే మా పార్టీ కార్యకర్తల చేతికి పని చెప్పవలసి వస్తుందన్నారు. సమాజానికి నాలుగోవ పిల్లరగా ఉన్నా మీడియా సంస్థలపై దాడులు చేయడం కరెక్ట్ కాదన్నారు. మేము తలుచుకుంటే మీ టీ న్యూస్ ఛానెల్, నమస్తే తెలంగాణ పేపర్ నడుస్తుందా అని ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎంతోమంది ఫోన్లను ట్యాపింగ్ చేసి వారి వ్యక్తిగత విషయాలని తెలుసుకోవడం అనేది దుర్మార్ఘపు చర్య అని అన్నారు. భార్య భర్తలు ఏకాంతంగా మాట్లాడుకుంటున్నప్పుడు వారి ఫోన్‌లు ట్యాపింగ్ చేసి వారి సంసారాలను విడగొట్టారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా ఫోన్ ఈ ట్యాపింగ్ విషయంలో సీరియస్ ఎంక్వైరీ చేయించాలని నేను కోరుతున్నానని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఇంటలిజెన్స్ చీఫ్ శ్రీధర్‌రెడ్డి ఈ కాల్ రికార్డింగ్ డేటాను పర్శనల్‌గా తీసుకుని ఎంక్వైరీ చేయించాలన్నారు. జడ్జీల ఫోన్లు రికార్డింగ్ చేసి జడ్జీలను సైతం గతంలో కెసిఆర్, కెటిఆర్‌లు తమ అనుకూలంగా మార్చుకున్నారు. కమిషనర్ సివి ఆనంద్‌పై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు. కాంగ్రెస్ పార్టీలో కొంతమంది సఖ్యతో కోల్పోయే విధంగా వ్యవహరిస్తున్నారని పార్టీ వ్యవహారాలు చేసే పెద్దలు ఈ విషయంపై దృష్టి సారించాలన్నారు. అనవసరంగా కాంగ్రెస్ పార్టీని, కార్యకర్తలను రెచ్చకొటొద్దని మరోసారి బిఆర్ఎస్ పార్టీ నాయకులను హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## బల్కంపేట ఎల్లమ్మ కల్యాణం నేపథ్యంలో ట్రాఫిక్ మళ్లింపు

**హైదరాబాద్, జూన్29, ప్రభాతవార్త:** బల్కంపేట ఎల్లమ్మ కల్యాణ వేడుక, రథోత్సవం నేపథ్యంలో మూడు రోజుల పాటు ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని నగర ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నేటి నుంచి జులై 2 వరకు అమలులో ఉంటాయని వివరించారు. ముఖ్యంగా గ్రీన్‌ల్యాండ్, మాతా టెంపుల్, సత్యం థియేటర్ నుంచి వచ్చే వాహనాలను ఫతేనగర్ మీదుగా అభిలాష టవర్స్, బీకేగూడ క్రాస్‌రోడ్డు, శ్రీరాంనగర్ క్రాస్‌రోడ్డు నుంచి సనత్‌నగర్‌కు మళ్లించారు. అదేవిధంగా ఫతేనగర్ నుంచి వాహనాలను న్యూ బ్రిడ్జి, కట్టమైసమ్మ రోడ్డులో వెళ్లాలి. బకూల్ అపార్టుమెంట్, ఫుడ్‌వరల్డ్ నుంచి వచ్చే వాహనాలను సోనబాయి ఆలయం, సత్యం థియేటర్, మైత్రివనం మీదుగా రాకపోకలు సాగించాలి. బేగంపేట, కట్టమైసమ్మ ఆలయం నుంచి వచ్చే వాహనాలను గ్రీన్‌ల్యాండ్, సత్యం థియేటర్, ఎస్ఆర్‌నగర్ టీజంక్షన్ మీదుగా సాగించాలి. ఎస్ఆర్‌నగర్ టీజంక్షన్ నుంచి ఫతేనగర్ వెళ్లే దారిని మూసేశారు. పార్కింగ్ కోసం ఆర్అండ్‌బీ ఆఫీస్, జీహెచ్ఎంసీ గ్రౌండ్, నేచర్ క్యూర్ హస్పటల్ పక్కన, ఫతేనగర్ రైల్వేబిడ్జి కింద, పద్మశ్రీ నేచర్ క్యూర్ హస్పటల్ పక్కన ఏర్పాటు చేశారు.

# బేగంపేట విమానాశ్రయం సమీపంలో కొత్త రూల్స్

## -ఆహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనతో సవరణ -ఆందోళన చెందుతున్న కంటోన్మెంట్ వాసులు

హైదరాబాద్, జూన్ 29 ప్రభాతవార్తః

గుజరాత్ అహ్మదాబాద్ విమాన దుర్ఘటనలో దా దాపు 272 మంది మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదం ఇప్పుడు నగరంలో ప్ర కంపనలు సృష్టిస్తోంది. తాజాగా కంటోన్మెంట్ పరిధిలో ఇప్పుడు కొన్ని భవనాలను కూల్చివేసే పరిస్థితి కల్పిస్తోంది. అహ్వాదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం కారణంగా విమానయాన శాఖ బేగంపేట్ విమానాశ్రయం సమీప బస్తీలు, కాలనీ లో నిబంధనలకు విరుద్ధంగా ఉన్న భవనాలను పాక్షికంగా కూల్చి, కొన్ని భవనాలను పూర్తిగా తొలగించే ప్రత్యేక రూల్స్ తీసుకువచ్చింది. మరో సారి ఇలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా భవనాల ఎత్తును తగ్గించ డానికి నిర్ణయించింది. బేగంపేట్ విమానాశ్రయంలో విమానాల రాకపోక లకు అడ్డుగా ఉండే భవనాలు, చెట్లను తొలగించ డానికి కార్యచరణ రూపొందించింది. భారతీయ వాయుయాన్ అదినీయం 2024 (16 ఆఫ్ 2024)లో సవరణలు చేపట్టింది.

**జరిగిన సవరణలు..**

భారతీయ వాయుయాన్ అదినీయం, చట్టం సెక్షన్ 18 (1), (3) ప్రకారం సంబంధిత అధికారి విమాన యాన రాకపోకలకు అడ్డంకిగా ఉండే భవానాలు, చెట్ల తొలగింపు నోటీసు జారీ చేస్తా రు.60 రోజుల్లోపు సంబంధిత భవనం, చెట్ల యజమాని పూర్తి వివరాలతో సమాధానం చెప్పా ల్సి ఉంటుంది. అవసరమైతే ఈ గడువును మరో 60 రోజుల వరకు పెంచే వెసులుబాటు కూడా ఉంది. ఈలోగా సంబంధిత యజమాని కోరిన వివరాలు సమర్పించకపోతే, అధికారులు ఇచ్చిన సమాచారాన్నే పరిగణనలోకి తీసుకుంటారు. విమానయాన రాకపోకలకు అడ్డంకిగా ఉన్నట్లు గు ర్తించిన ఏదైనా భవనం, చెట్టును సంబంధిత అధి కారి క్షేత్రస్థాయిలో పరిశీలించి తుది నివేదిక రూపొందిస్తారు. ఇందుకు యజమానులు పూర్తిస్థాయి లో సహకరించాల్సి ఉంటుంది. ఒకవేల అధికారు లు జారీ చేసిన ఉత్తర్వులకు స్పందించని యజమానులపై జిల్లా కలెక్టర్‌కు రిపోర్ట్ చేసి తదుపరి చర్యలు తీసుకుంటారు .సెక్షన్ 34 పరిధిలోకి వచ్చే నిర్మాణాలకు సవరణలు చేసిన చట్టం ప్రకా రం స్వల్ప వ్యవధిలోనే నోటీసులు జారీ చేయను న్నారు. ఇందుకు సంబంధించిన డ్రాఫ్ట్ రూల్స్‌తో ఈనె 18న ప్రత్యేక గెజిట్ కూడా ప్రచురించింది. గెజిట్‌లో ప్రచురితమైన 21 రోజుల తరువాత సం బంధించిన రూల్స్ వినియోగంలోకి వస్తాయి. ఈ గడువు ముగిసే లోపు ఈ రూల్స్‌పై అభ్యంతరా లు ఉన్న పక్షంలో వ్యక్తం చేయాల్సి ఉంటుంది.

**ఆందోళన చెందుతున్న ప్రజలు...**

చేపట్టడంతో బేగంపేట ఎయిర్పోర్టు సమీప బస్తీలు, కాలనీల బాధితుల ఆం





దోళన చెందుతున్నారు. బేగంపేట విమానాశ్రయ పరిసరాల్లో బస్తీలు, కాలనీల్లోని వేలాది నిర్మాణాల మనుగడ ప్రశ్నార్థ కంగా మారనుంది. రసూల్పురా, అన్నానగర్ పరి ధిలోని వేలాది నిర్మాణాలు పూర్తిగా ఎయిర్పోర్టు స్థలాల్లోనే వెలసినవి కావడం గమనా ర్హం. కంటోన్మెంట్ పరిధిలోని కాలనీల్లో నిర్మాణాలకు ముందస్తుగానే ఎయిర్పోర్టు అథారిటీ ఎన్ఓసీ తీ సుకోవాల్సి ఉంటుంది. అయితే.. ఈ నిబంధనలు ఉల్లంఘించి చేపట్టిన నిర్మాణాలను పాక్షికంగా తొల గించాల్సి ఉంటుంది. బేగంపేట విమానా శ్ర యంలో కేవలం చార్టెడ్ ఫ్లైట్లు, రక్షణ శాఖ విమా నాలు మాత్రమే బేగంపేటకు వస్తున్నాయి. సాధారణ పౌరుల విమానాల రాకపోకలు కొన్ని ఏళ్ల క్రితమే నిలిచిపోయాయి. కేవలం పరిమితంగా పొందే సేవల కోసం వేలాది భవనాలను కూల్చి వేసే బదులు, ఈ విమానాశ్రయాన్నే తరలించా ల్సిందిగా స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. చార్టె డ్, వివిధ సంస్థలకు చెందిన విమానాల కోసం మాత్రమే వినియోగిస్తున్న బేగంపేట ఎయిర్ పోర్టును దుండిగల్ లేదా హకీంపేటకు తరలిం చాలని కోరుతున్నారు.

**కంటోన్మెంట్లో భవన నిర్మాణాలకు పౌర**

విమానయానశాఖ నుంచి ముంద స్తుగానే ఎన్ఓసీలు తీసుకుంటారు. పౌర విమానయాన శాఖ తాజా ఉత్తర్వులతో బేగంపేట ఎయిర్పోర్టు చుట్టుపక్కల ఉన్న వేలాది నిర్మాణాలు పాక్షి కంగా కూల్చివేయాల్సి న పరిస్థితి. ఆ బస్తీల మనుగడ వారు సూచించిన ఎత్తుకు లోబడే మెజారిటీ నిర్మాణాలు రూపుదిద్దుకున్నాయి. కొన్ని నిర్మాణాలు మాత్రమే నిర్దేశిత ఎత్తుకంటే ఎక్కువ మోతాదులో ఉన్నాయి. బేగంపేట విమానాశ్రయం చుట్టూ ఉన్న కంటోన్మెంట్ పరిధిలోని నిర్మాణాలకు మాత్రమే ఈ నిబంధన వర్తిస్తుంది.

## తెలుగు రాష్ట్రాల ట్యాక్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వేముల ఎన్నిక



వేముల చంద్రశేఖర్‌ను అభినందిస్తున్న ప్రతినిధులు

**సైఫాబాద్, జూన్ 29 ప్రభాతవార్త:** తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ట్యాక్స్ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ సిఎ వేముల చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ మేరకు ఆదివారం అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన ప్రస్తుత అధ్యక్షుడు సిఎ హితేశ్‌జైన్ అధ్యక్షతన వార్షిక సాధారణ సభ జరిగింది. ఈ సభలో 2025-26 సంవత్సరానికి నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. నూతన అధ్యక్షుడు సిఎ చంద్రవేఖర్ వేములతోపాటు ఉపాధ్యక్షుడిగా సిఎ పి.వి.నారాయణరావు, కార్యదర్శిగా సిఎ అశీష్‌జోషి, సంయుక్త కార్యదర్శిగా ఐపిటి అజయ్‌కుమార్ భవలే, కోశాధికారిగా ట్యాక్స్ అడ్వకేట్ నేమాని సోమేశ్వర్ ఎన్నికైనారు. ఈ సంద్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎపి, తెలంగాణ రాష్ట్రాలలో ట్యాక్స్ బార్ అసోసియేషన్‌ను బలోపేతం చేస్తామని, కొత్త సభ్యులను చేర్పించడం, సదస్సులు, వర్క్‌షాష్‌లు ఏర్పాటు చేసి తద్వారా విద్యా వేదికలను అందించడం, రెగ్యులేటరీ అధికారుల మధ్య వారధిగా వ్యవహరించడం, ప్రభుత్వ వేదికలపై ప్రోయాక్టిక్ పాత్ర పోషించడం జరుగుతుందన్నారు. పూర్వ అధ్యక్షుడు సిఎం రాందేవ్ భుటాడా, సిఎ పూర్ణచంద్రరావు, ఐటిపి మధుసూధన్ బోజ్జా. సిఎ వెంకటరామ్, తెలంగాణ ప్రాక్టిషనర్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింహారావు తదితరులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

### ఆలయ నిర్మాణం పుస్తకం ఎంతో ఉపయోగకరం


ఆలయ నిర్మాణం పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వేం నరేందర్‌రెడ్డి

**సైఫాబాద్, జూన్ 29 ప్రభాతవార్త:** శిల్పాగమ శాస్త్రాలను అనుసరించి ఆలయ నిర్మాణ పద్ధతులను, డిజైన్లతోసహా రచించిన 'ఆలయ నిర్మాణం' అనే పుస్తకాన్ని ఆదివారం నాడిక్కడ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ పుస్తకం దేవదాయ శాఖ, టిటిడి దేవస్థానములు, తెలుగు రాష్ట్రాల్లోని ఆలయ నిర్మాణ శిల్పులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్బంగా భూపరిక్ష నుంచి ప్రతిష్ట వరకు గల వివిధ నిర్మాణ దశలు, ఉప పీఠం నుంచి కలశం వరకు, గర్భాలయం నుంచి గోపురం వరకు వివరాలతోపాటు చిత్రాలను కూడా ఈ పుస్తకంలో పొందుపరిచిన రచయిత డా.పి.సుబ్రమణి, సంపాదకులు డా.ఈమని శివనాగిరెడ్డి, ఈ పుస్తకం ముద్రణకు ఆర్థిక సహాయాన్ని అందించిన ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తెలంగాణ ఉపాధ్యక్షుడు మొగళ్ల రాజీరెడ్డి తదితరులను వేం నరేందర్‌రరెడ్డి అభినందించారు. ఆగమ, శిల్పా శాస్త్రాల్లోని విషయాలతోపాటు ఆలయ వివిధ భాగాలను ప్రమాణ సహితంగా వేసిన చిత్రాలు తెలుగు శిల్పులకు అందుబాటులోకి తీసుకురావాలని ఈ పుస్తకాన్ని ముద్రించడం జరిగిందని రాజీరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ పటేల్ రమేష్‌రెడ్డి, శిల్పి బి.వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అబాకస్ మానసిక అంకగణితంలో ప్రతిభచాటిన చిన్నారులు



పోటీలు నిర్వహిస్తున్న సంస్థ నిర్వాహకులు శేఖర్, భరత్, ఉమాస్వామినాథన్ తదితరులు

**నాంపల్లి, జూన్ 29 ప్రభాతవార్త :** భారతదేశంలోని ప్రముఖ పిల్లల నైపుణ్య అభివృద్ధి సంస్థ సిప్ అకాడమీ, తెలంగాణ ప్రాంతీయ డైరెక్టర్ సి.బి.శేఖర్ నిర్వహణలో వార్షిక అబాకస్, మానసిక అంకగణిత ప్రాడిజీ పోటీ 2025లో రికార్డు స్థాయిలో 3,100 మంది పిల్లలు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు. మావన కాలిక్యులేటర్లు అని పిలువబడే పిల్లలు కేవలం 11 నిముషాల్లో 200 కుపైగా అంకగణిత సమస్యలను పరిష్కరించడంలో పోటీపడి అబాకస్ ఆధారిత మానసిక గణిత నైపుణ్యాలను ప్రదర్శించారు. ఈ పోటీని సిప్ అకాడమీ డైరెక్టర్ సి.బి.శేఖర్ ప్రారంభిస్తూ అబాకస్ గణితానికి అతీతమైనదని, ఇది అవసరమైన జీవిత నైపుణ్యాలను, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి, పోటీ స్ఫూర్తిని పెంచి విద్యార్థుల్లో విద్యానైపుణ్యాన్ని, ఆత్మవిశ్వాసానికి పునాది వేస్తాయని స్పష్టం చేశారు. ఈ పోటీలో ప్రాంతీయ విజేతలు నవంబరు 25లో చెన్నైలో జరగనున్న అంతర్జాతీయ ప్రాడిజీ ఛాంపియన్‌షిప్‌లో తెలంగాణకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. సిప్ అబాకస్ శిక్షణలో అధునాతనదశ ప్రతిష్టాత్మక గ్రాండ్‌మాస్టర్ స్థాయిని పూర్తిచేసిన 300 మంది విద్యార్థులకు స్నాతకోత్సవం నిర్వహించి శుభాభినందనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ రాష్ట్రాధ్యక్షుడు భరత్, ఉమా స్వామినాథన్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

### అడిక్‌మెట్ డివిజన్ ప్రజల సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యం : ఎమ్మెల్యే ముఠాగోపాల్


ఎమ్మెల్యే ముఠాగోపాల్‌కు వినతిపత్రాన్ని సమర్పిస్తున్న అపార్ట్‌మెంట్ వాసులు

**చిక్కడపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:** ప్రజలెదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ఆదివారం నియోజకవర్గంలోని అడిక్‌మెట్ డివిజన్‌లోని సాయి మోహన్ ఎంక్లేవ్ అపార్ట్మెంట్స్ వాసుల అభ్యర్థన మేరకు వారి ఎదుర్కొంటున్న సమస్యలపై బిఆర్ఎస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కె.సురేందర్ సూచనల మేరకు ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై సమస్యలను విన్నారు. డ్రైనేజ్, మంచినీరు, విద్యుత్తు సమస్యలను ప్రస్తావించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఠాగోపాల్ ఆయా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ యువతనేత ముఠాజైసింహ, బిఆర్ఎస్ నేతలు కొండపల్లి మాధవ్, ఖదీర్, మీడియా ఇంచార్జ్ ముచ్చ కుర్తి ప్రభాకర్, యునిస్, అపార్ట్మెంట్ వాసులు మారుతీరావు ,సుప్రియ, పవన్, యోగేష్, సత్యనారాయణ ,అనురాధ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు సంఘటితశక్తిగా ఎదగాలి : కల్వ సుజాత

**జీడిమెట్ల, జూన్ 29 ప్రభాతవార్త**

ఆర్యవైశ్యులు సంఘటితశక్తిగా ఎదిగి సమాజ దశ, దిశను నిర్దేశించాలని ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మెన్ కల్వ సుజాత పిలుపునిచ్చారు. ఆర్యవైశ్యమహాసభ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులుగా వాస శ్రీనివాస్‌గుప్తా నాయకత్వం లోగాజులరామారంలో ప్రమాణస్వీకార మహోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వాస శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ శ్రీ వాసవి దేవాలయాల నిర్మాణాలలో ప్రతి ఒక్క సంఘ ప్రతినిధి తమవంతు నిర్మాణాత్మక బాధ్యతలను చేపట్టాలని సూచించారు. మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించి సంఘ తోడ్పాటును ,అభివృద్ధిలో వారిని భాగస్వాములను చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి ఉపాధి, ఉద్యోగ పథకాలను ఆర్యవైశ్యులు ముందుండి సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వం నుండి మంజూరీఅయ్యే ప్రతి పథకం అర్హతను పట్టి ఆర్యవైశ్యులతోని ప్రతిపేద వాడు సద్వినియోగం చేసుకునేందుకు తాను శాయశక్తులా సహాయ, సహకారాలను అందిస్తానని హామీఇచ్చారు. మేడ్చెల్ మల్కాజ్‌గిరి జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు బెల్దె రమేశ్‌గుప్తా మాట్లాడుతూ ఆర్యవైశ్యులను సంఘటితంచేసి కులంలోని నిరుపేదల సంక్షేమానికి ఒకరికి ఒకరు తోడ్పడాలన్నారు. మేడ్చెల్ మల్కాజ్‌గిరిజిల్లా మాజీ అధ్యక్షులు పార్థిప్రకాశ్‌గుప్తా మాట్లాడుతూ సంఘ అభ్యున్నతికి ఒక్కతాటిపైకి రావాలన్నారు. కుత్బుల్లాపూర్ మండల ఆర్యవైశ్య మహాసభ నూతన అధ్యక్షులుగా నియమిలైన వాస శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ మండల ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు తనను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత నాలుగు సంవత్సరాలుగా షాపూర్‌నగర్ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు స్థాయి నుండి మండలస్థాయి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల ప్రతిఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అన్నిబస్తీ సంఘాలను బలోపేతం చేయటమే లక్ష్యమన్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా దారం ఇంద్రసేనగుప్తా, కోశాధికారిగా సోమిశెట్టి పవన్ కుమార్ గుప్తా లను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్, కార్పొరేటర్లు రావుల శేషగిరిరావు, కొలుకుల జగన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు చందా నాగభూషణం నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. సమావేశంలో చింతల్ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు జూలూరు విజయ్ గుప్తా, మహంకాల ప్రభురాజ్‌గుప్తా, ఇల్లెందుల కృష్ణకుమార్‌గుప్తా, జగద్గిరిగుట్ట సంఘ ప్రధానకార్యదర్శి, ప్రస్తుత కమిటీ క్రియాశీలక అధ్యక్షులు తెరాల శ్రీనివాస్‌గుప్తా, దొంతుల అన్నయ్యగుప్తా, సుభాష్‌నగర్ సంఘ అధ్యక్షులు జయప్రకాశ్ గుప్తా, వాస అశోక్‌గుప్తా, రేణుకింది సంతోశ్‌గుప్తా, సుచిత్ర సంఘ అధ్యక్షులు తోట బిక్షపతిగుప్తా, ప్రధానకార్యదర్శి గోలి బద్రినానారాయణగుప్తా, కొమిరిశెట్టి నంబూద్రిగుప్తా, ఆకుల ప్రభాకర్‌గుప్తా, ఆకుల ప్రసాద్‌గుప్తా, లక్ష్మన్‌గుప్తా పాల్గొన్నారు.


ప్రమాణస్వీకారంలో ప్రసంగిస్తున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మెన్ కల్వ సుజాత గుప్తా

## ముగిసిన జిహెచ్ఎంసి స్పోర్ట్స్ మీట్

**హైదరాబాద్, జూన్ 29 ప్రభాతవార్త**

జీహెచ్ఎంసీ స్పోర్ట్స్ మీట్-2025లో భాగంగా ఆదివారం నాగోల్ బండ్లగూడలోని జీహెచ్ఎంసీ స్టేడియంలో కార్పొరేటర్లు-మీడియా కేటగిరీలో జరిగిన క్రికెట్ ఫైనల్ మ్యాచ్ లో జీహెచ్ఎంసీ మీడియా జట్టు 38 పరుగుల తేడాతో ఘనవిజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న మీడియా జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. బరిలోకి దిగిన మీడియా జట్టు బ్యాట్ మెన్స్ 14 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 121 పరులు భారీ లక్ష్యాన్ని కార్పొరేటర్ల టీమ్ ముందు ఉంచింది. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన కార్పొరేటర్ల టీమ్ 14 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 84 పరుగులు చేసింది. మీడియా టీమ్ నుంచి ఓపెనర్ గా వచ్చిన సదానంద్ గౌడ్, ఫస్ట్ డౌన్ లో వచ్చిన శ్రవణ్ లతో పాటు ఆ తరువాత వచ్చిన రత్నకుమార్, రాజేందర్ గౌడ్ లు రాణించి జట్టుకి భారీ స్కోర్ అందించారు. ఇక కార్పొరేటర్ల టీమ్ లో లచ్చిరెడ్డి, దర్శన్, శ్రవణ్, విజయ్ కుమార్ లు జట్టుకి భారీ స్కోర్ అందించినప్పటికీ మీడియా టీమ్ బౌలర్ల దాటిని తట్టుకోలేకపోయారు. మీడియా టీమ్ ప్లేయర్ లు ఫీల్డింగ్ లోనూ అదరగొట్టారు. కెప్టెన్ శ్రవణ్ తో పాటు రత్నాకర్, గణేష్, బాపురావు, మల్లం వెంకటేష్, బస్వరాజ్, నిరంజన్, మహేష్ లు అద్భుతమైన ఫీల్డింగ్ చేశారు. ఇక బౌలింగ్ లో సదానంద్, మంచె మహేష్, శ్రవణ్, రత్నకుమార్, రాజేందర్ గౌడ్ ల పాటు మల్లం వెంకటేష్ లు అద్భుతమైన బౌలింగ్ తో టీమ్ ని గెలిపించారు. దీంతో విన్నర్ గా మీడియా టీమ్ నిలవగా, రన్నర్ గా కార్పొరేటర్ల టీమ్ నిలిచింది. మీడియా టీమ్ గెలుపొందిన సందర్భంగా కార్పొరేటర్లు దర్పల్లి రాజశేకర్ రెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, శ్రవణ్, ప్రేమ్ మహేశ్వర్ రెడ్డిలతో పాటు కార్పొరేటర్లు అందరూ శుభాకాంక్షలు తెలిపారు.



## నేర్పు ఓర్పు ఉన్న విమర్శకుడు జల్దీ విద్యాధర రావు


జల్ది విద్యాధరరావు రచించిన 'విహంగ వీక్షణం' సమీక్షా సంపుటి విమర్శనా గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న ఆచార్య కొలకలూరి ఇనాక్

**చిక్కడపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:** నేర్పు ఓర్పు ఉన్న విమర్శకుడు జల్దీ విద్యాధర రావు అని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. గురువారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన్ కేంద్రంలో విమల సాహితీ సమితి అధినేత ప్రముఖ సాహితీవేత్త జల్దీ విద్యాధరరావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా జల్ది విద్యాధరరావు రచించిన 'విహంగ వీక్షణం' సమీక్షా సంపుటి విమర్శనా గ్రంథం ఆవిష్కరణ సభ జరిగింది. ఇదే సభలో ప్రముఖ రచయిత శివపురపు అనురాధ రాసిన అనుదీపాలు కవితా సంపుటి ఆవిష్కరణ సభ ప్రముఖ కవి డాక్టర్ బిక్కి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఆచార్య కొలకలూరి ఇనాక్ అనుదీపాలు కవితా సంపుటినీ ఆవిష్కరించి ప్రసంగించారు. ఇదే సభలో జల్ది విద్యాధర రావు రచించిన విహంగ వీక్షణం వంటి విమర్శనా గ్రంథం గొప్ప ప్రక్రియ అని అన్నారు. జల్ది విద్యాధరరావు రచించిన ప్రతి గ్రంథం చక్కని విశ్లేషణలతో సమీక్షలతో రచించడం అభినందనీయమని అన్నారు. చక్కని పదజాలంతో భావ సౌందర్యంతో, విస్తృత ఆలోచనా పాటవంతో రచనలు చేయడం విశేషమని అన్నారు. విహంగవీక్షణం గ్రంథాన్ని ఆచార్య కొలకలూరి ఇనాక్‌కు అంకితమిచ్చారు. కార్యక్రమంలో ప్రసిద్ధ కవయిత్రి డాక్టర్ పి.విజయలక్ష్మి పండిట్, ప్రముఖకవి ముప్వా శ్రీనివాసరావు, కవయిత్రులు డాక్టర్ రాధాకుసుమ, డాక్టర్ మామిడాల శైలజ, కళ్యాణి తిరుమెళ్ల, శైలజామిత్ర, వర్షకొండూరు, ప్రముఖ కవి పెద్దూరి వెంకటదాసు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ రాధా కుసుమ నిర్వహణలో కవిసమ్మేళనం జరగగా, ప్రముఖ కవయిత్రి డాక్టర్ ఝాన్సీ ముడుంబై పాల్గొన్నారు.

## నేటి నుంచి జూనియర్ డాక్టర్‌ల సమ్మె

**సికింద్రాబాద్, జూన్ 29 ప్రభాతవార్త:**

జూనియర్ డాక్టర్లు (జూడాలు) సమ్మెకు సిద్దమవుతున్నారు. తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల 30 నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేయనున్నట్లు జూడాల సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ అజయ్ తెలిపారు. సమ్మెను విజయవంతం చేసేందుకు జూ డాలందరూ ముందుకు రావాలని ఆయన పిలుపుని చ్చారు. సికింద్రాబాద్ గాంధీ దవాఖాన ఆవరణలో సన్నాహక సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉందన్నారు. ఆరోగ్య శాఖ మంత్రి. ఉన్నతాధికారులకు పలుమార్లు వినతి పత్రాలు అందించినా ఫలితం లేదని వివరించారు. ప్రతినెల 10 లోగా స్టైపెండ్, గ్రీన్ చానెల్ ఏర్పాటు, ఫీజు రీయింబర్స్ మెంట్, మౌలిక వసతుల కల్పన తదితర డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సమ్మె నోటీసులు అందించామన్నారు. రాష్ట్రంలోని 34 మెడికల్ కాలేజీల్లో విధులు నిర్వహిస్తున్న అండర్, పోస్టు గ్రాడ్యుయేట్స్, హౌస్ సర్జన్లు, సీనియర్ రెసిడెంట్స్ అందరూ సమ్మెలో పాల్గొని కోరారు. ఇదిలా ఉండగా తెలంగాణ వ్యాప్తంగా జూలై 1 నుంచి సమ్మెకు సిద్ధమైనట్లు (టీఎస్ఆర్‌డీఏ) సీనియర్ రెసిడెంట్ డాక్టర్స్ ప్రకటించారు. ఈ మేరకు తెలంగాణ సీనియర్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ (టీఎస్ఆర్‌డీఏ) ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఎమర్జెన్సీ సేవలు మినహా మిగతా అన్ని రకాల సేవలు నుంచి వైదొలుగుతామని సీనియర్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్ సభ్యులు హెచ్చరికలు జారీ చేశారు. తమ డిమాండ్స్ నెరవేరిన తర్వాతనే సమ్మెను విరమిస్తామని తెలిపారు. పెండింగ్ స్టైఫండ్ అంశాలతో పాటు వాటి పెంపుదల అంశాల పైన ఎన్నిసార్లు వినతి పత్రం ఇచ్చినా స్పందన లేదని సీనియర్ రెసిడెంట్ డాక్టర్స్ ఆగ్రహంగా ఉన్నారు.


సమ్మె నోటీసులు ప్రకటిస్తున్న జూనియర్ డాక్టర్‌లు

## పుస్తక విజ్ఞానానికి ఏవీ సాటిరావు

**- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్**

**రవీంద్రభారతి, జూన్ 29 ప్రభాతవార్త :** ఆధునిక యాంత్రికయుగంలో సాంకేతికత వెల్లివిరుస్తూ సెల్‌ఫోన్లు, సామాజిక, ఎలక్ట్రానిక్ మాధ్యమాలు విశృంఖలమై ప్రపంచ సమాచారమంతా చేతిలోకి ఇమిడినా పుస్తక విజ్ఞానానికి అవి ఏమాత్రం సాటిరావని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్ స్పష్టం చేశారు. కిన్నెర ఆర్ట్ థియేటర్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు, విశ్రాంత ఐఎఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జస్టిస్ ఎన్.వి.శ్రవణ్ కుమార్ విశిష్ట అతిథులు డా. ఓలేటి పార్వతీశం, డి.చంద్రశేఖర్‌రెడ్డి, డా. బి.సుందరరావు, చిటిప్రోలు వెంకటరత్నం, సంస్థ కార్యదర్శి మద్దాళి రఘురామ్ తదితరులతో కలిసి ప్రముఖ రచయిత చిటిప్రోలు సుబ్బారావు రచించిన వెన్నెలగింజలు కవితా సంపుటిని ఆవిష్కరించి ప్రసంగించారు. మానవ సమాజాన్ని చైతన్యపరిచి సన్మార్గంలో నడిపించగలిగే శక్తి పుస్తకాలకే ఉంటుందన్నారు. వెన్నెలగింజలు కవితా సంపుటిలో చిన్న కథనాలు, కవితలు, పద్యాలు నిత్యజీవితాన్ని ఎంతగానో ప్రభావితం చేసేవిగా ఉన్నాయని రచయితను కొనియాడారు. సభకుముందు నృత్యకిన్నెర సమర్పణలో కేంద్రసంగీత నాటక అకాడమీ పురస్కారగ్రహీత డా. మద్దాళి ఉషాగాయత్రి నృత్యదర్శకత్వంలో రూపొందిన అమృతోత్సవ భారతి కూచిపూడి నృత్యరూపకం ఆహుతులను ఎంతగానో ఆకట్టుకుంది.



వెన్నెలగింజలు కవితాసంపుటిని ఆవిష్కరిస్తున్న జస్టిస్ ఎన్.వి.శ్రవణ్‌కుమార్, కె.వి.రమణాచారి, ఓలేటి,

## శివసాయినగర్‌లో కన్నుల పండువగా సాగిన బోనాల జాతర

**నార్సింగి, జూన్ 29 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ ఒకటో డివిజన్ శివసాయి నగర్ ఫేజ్-1 లో ఆదివారం బోనాల వేడుకలను కన్నుల పండుగా జరుపుకున్నారు. మహిళలు బోనం కుండకు పసుపు, కుంకుమ, వేపాకులు పెట్టి అందంగా తయారు చేసి, తలపై పెట్టుకొని అమ్మవారికి ముడుపులు చెల్లించేందుకు బయలు దేరారు. శివసత్తుల నృత్యాలు, పోతురాజుల ఆహాకారాలు, అమ్మారావె గుమ్మాడి... మాయమ్మా రావె గుమ్మాడీ... అంటూ భక్తులు పాడిన పాటలతో శివసాయినగర్ మారుమ్రోగిపోయింది. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా మహిళలు తలంటు స్నానాలు చేసి, కొత్త బట్టలు ధరించి అమ్మవారికి ముడుపులు చెల్లించుకున్నారు. ఈ వేడుకలలో మాజీ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ తలారి చంద్రశేఖర్‌లు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం ఆరంభంలో వాతావరణంలో ఒక్కసారిగా మార్పులు చోటు చేసుకుంటాయని, ఈ సందర్భంగా వ్యాధులను కలిగించే వైరస్‌లు, బ్యాక్టీరియాలు పెద్ద సంఖ్యలో పుట్టి ప్రజలను పీడించడం వలన పూర్వం మన పెద్దలు బోనాల వేడుకలను జరుపుకొని వ్యాధులు సోకకుండా జాగ్రత్త పడ్డారన్నారు. బోనాలలో వాడే మట్టికుండ, పసుపు, కుంకుమ, వేపాకులు, నువ్వుల నూనే వీటన్నింటిలో వైరస్‌లను నాశనం చేసే శక్తి ఉందని, అందు వల్లనే బోనాలు సమర్పించిన ప్రజలు వ్యాధుల పాలు కాకుండా రక్షింపబడ్డారన్నారు. ఈ ఆచారం తరతరాల నుంచి కొనసాగుతూ వస్తుందన్నారు. కొలిచిన వారికి కొంగు బంగారంగా ఉంటూ వారి కోర్కెలు తీరుస్తుండం వలన ఏటాటా అమ్మవారికి బోనాలు సమర్పించే భక్తులు పెరుగుతూనే ఉన్నారన్నారు. ఆశాడమాసం మొత్తం ప్రజలం తా భక్తిసంద్రంలో మునిగి తేలడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.


బండ్లగూడ కార్పోరేషన్ ఒకటో డివిజన్‌లో జరిగిన బోనాల వేడుకల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్ పి.రాజేందర్‌రెడ్డి తదితరులు.

### మంచినీటి సమస్యలపై జలమండలి మేనేజర్‌తో సమీక్ష

**నాచారం, జూన్ 29 ప్రభాతవార్త :** డివిజన్ సమస్యలపై కార్పొరేటర్ సమీక్ష నాచారం డివిజన్లోని భూగర్భ డ్రైనేజీలు మరియు మంచినీటి సమస్యలపై జలమండలి మేనేజర్ సిరాజ్ తో సమీక్షాసమావేశాన్ని ఆదివారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ నిర్వహించారు. డివిజన్లో కొత్తగా మంజూరైన భూగర్భ డ్రైనేజీ పనులను తొందరగా ప్రారంభమయ్యేలా చూడాలని కోరారు. అదేవిధంగా ఇంకా మంజూరు కానీ పనులకు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్, విట్టల్ యాదవ్, భూపాల్ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, ఖాదర్, జలమండలి సూపర్వైజర్లు శివ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

### సుభాష్‌నగర్‌లో డ్రేనేజీ పనులకు శంకుస్థాపన


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్,కార్పోరేటర్ పన్నా

**నాచారం, జూన్ 29 ప్రభాతవార్త :** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్ కాలనీలో 30.50 లక్షల వ్యయంతో డ్రైనేజీ పనులకు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీఎల్ఆర్ సుభాష్ నగర్ కాలనీలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే గా ఎన్నికై సందర్భంగా 100 కొబ్బరి కాయలు కొట్టి తన మొక్కులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు సాయిలు, గంగాధర్, తిరుమలయ్య, బలనర్సింహ, పోచయ్య, కృష్ణ, శంకర్, మల్లేష్, ప్రభు, నరేష్, భాను, లలిత, భాగ్య, మీరబాయ్, లక్ష్మీ, స్థానిక నాయకులు తండా వాసుగౌడ్, ఉస్మాన్, అల్లాడి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయంగా జైస్వాల్ సమాజ్ రాణించాలి

-మంత్రి పొన్నం ప్రభాకర్



జైస్వాల్ సమాజ్ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**గోషామహల్,జూన్ 29ప్రభాతవార్త:** సమాజంలో మరింత జైస్వాల్ గుర్తింపు పొందాలంటే విద్య, వైద్య,రాజకీయ రంగాలల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణాశాఖమంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు.నగరంలో జరిగిన 8వ జాతీయ జైస్వాల్ మహాసభ నిర్వహించారు.మహాసభకు విచ్చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మారుతున్న కాలానికిఅనుగుణంగా అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందన్నారు.కాని జైస్వాల్ సమాజ్ కులస్థులు సామాజిక రంగాల్లో ముందుకు రావాలంటే విద్యతోపాటు ముఖ్యంగా రాజకీయ రంగాలల్లో రాణించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభసభ్యులు ఎం.అనిల్‌కుమార్‌యాదవ్,యుపి శాసన సభ్యులు రమేష్‌జైస్వాల్,కార్పొరేటర్ రాకేష్‌జైస్వాల్, మత్స్యశాఖ ఛైర్మన్ మెట్టుసాయికుమార్,జాతీయ జైస్వాల్ క్లబ్ అధ్యక్షులు మనోజ్‌జైస్వాల్,మహిళా జైస్వాల్ ప్రతినిధులు సోనియా జైస్వాల్,విజేంద్రజైస్వాల్,నిహాశుక్లా వందలాదిమంది జైస్వాల్ ప్రతినిధులు పాల్గొన్నారు.

### కెపిహెచ్‌లో అనుమానస్థితిలో యువకుడి మృతి...

**కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 29, ప్రభాతవార్త**

కెపిహెచ్బి కాలనీలో ఓ లాడ్జిలో అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన సంఘటన కెపిహెచ్బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొల్లూరుకు చెందిన సాయి కిరణ్ (32) పని నిమిత్తం నగరంలోని కెపిహెచ్బి కాలనీకి వచ్చి హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఓ ప్రైవేట్ లాడ్జిలో రూమ్ తీసుకున్నారు. శనివారం రాత్రి బెడ్‌పై విగతజీవిగా సాయికిరణ్ పడి ఉండడంతో సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

### ద్విచక్రవాహనాన్ని ఢీ కొట్టిన కారు

.. మృతి చెందిన ద్విచక్రవాహనదారుడు

**దుండిగల్, జూన్ 29 ప్రభాతవార్త**

ఓ ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ కొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం సాయంత్రం 4 గంటల సమయంలో ఏ.భరత్ (39) గండి మైసమ్మ నుండి దుండిగల్‌కు తన బైక్ టిజీ 08 ఆర్ 4829 పై బయలుదేరాడు. రోటరీ 1 వంతెన దాటుతున్న భరత్ బైక్‌ను గుర్తు తెలియని కారు ఢీకొట్టడంతో భరత్ తలకు గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


లక్ష్మీగూడలో అడికే రాజు నివాసంలో మాన్‌కి బాత్ ప్రోగ్రామ్‌ని బీజేపీ డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో వీక్షిస్తున్న బిజెపి నేతలు ఎస్‌సి మోర్చా పార్లమెంట్ కన్వీనర్ జోగు రవి, అడికే మహేందర్,బాల శ్రీనివాస్ యాదవ్, జోగు విజయ్ , జున్ను పవన, శివ శంకర్ ,అరుణ్ కుమార్, ప్రేమ్ కుమార్, అభిలాష్, వేణులు

## శృతిలయలు ఫణి ఓరుగంటి రికార్డ్


పురస్కారాన్ని ప్రదానం చేసిన దృశ్యం

**చిక్కడపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:**

రాగాల పల్లకిలో శృతిలయలు సంస్థ ఆధ్వర్యంలో వ్యవస్థాపకుడు ఫణి ఓరుగంటి నిర్వహణలో పన్నెండు గంటల పాటు నిర్విరామ రికార్డ్ ఈవెంట్ ప్రేక్షకులను ఎంతగానో అలరించింది. సమృద్ధి ఇన్ఫ్రా డెవలపర్స్ అధినేత , తెలంగాణా రాష్ట్ర జాతీయ మానవ హక్కుల కమీషన్ వైస్ ఛైర్మన్ (లీగల్ పానెల్) ఫణి ఓరుగంటి 35 మంది సినీ నేపథ్య గాయకులు పాడిన 121 సినీ గీతాలు 12 మంది సహ గాయనీమణులతో కలిసి నిర్విరామంగా 12 గంటల పాటు అలపించి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించారు. కార్యక్రమానికి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, జీనియస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కోఆర్డినేటర్ డాక్టర్ నాగశ్రీ పాల్గొని రికార్డులను అందజేశారు. ఈ సందర్భంగా బింగి నరేందర్ గౌడ్ మాట్లాడుతూ.. ఫణ మొదటి పాట ఎంత ఉచ్ఛాహంగా మొదలుపెట్టారో 121 వ పాట కూడా అదేస్థాయిలో పాడారని తెలిపారు. ఫణి దృఢ సంకల్పం చాలా గొప్పదని కొనియాడారు. ఎన్నో రికార్డ్ ఈవెంట్స్ హాజరవుతున్నామని కొన్నింటిలో మాత్రమే సంతృప్తి పొందుతామని పేర్కొన్నారు . శ్రోతలను కట్టి పడేసే అద్భుతమైన ప్రదర్శన కనపర్చిన ఫణి ఇంకా వృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. సహ గాయినీలు అందరూ ప్రతిభ కనబర్చారని కీర్తించారు. కార్యక్రమానికి ఆర్డినేటర్, వ్యాఖ్యాతగా, ప్రముఖ గాయని యోగిత అక్కిరాజు సహకరించారని తెలిపారు.

## నేటి కాలానికి అవసరమైనది జాబేర్ కవిత్వం


ఆవిష్కరిస్తున్న ప్రముఖ కవి, విమర్శకులు

**చిక్కడపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:**

ఇదీ గల్ఫ్ బతుకుల అవస్థ. పాషా రాసిన ప్రేమ కవిత్వం, ప్రకృతి కవిత్వం, యుద్ధం మీద రాసిన కవిత్వం, మానవ సంబంధాల కవిత్వం, విప్లవోద్యమాల మీద రాసిన కవిత్వం, సమకాలీన ఘటనల మీద రాసిన కవిత్వం ఇది అని ప్రముఖ కవి, విమర్శకులు జి.లక్ష్మీనరసయ్య అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె.ఆనందాచారి అధ్యక్షతన జరిగిన యువకవి జాబేర్ పాషా కవితా సంపుటి "అగరు ధూపం కాదు పొగ " ను లక్ష్మీ నరసయ్య ఆవిష్కరించారు. ఆనందాచారి మాట్లాడుతూ దేశం కాని దేశంలో ఉంటూ కూడా కవిత్వాన్ని రాయడం, అందునా తనదైన బతుకు పరిమాళాన్నీ , పరిభాషనీ తీసుకురావడం గొప్ప విషయమన్నారు. కవిసంగమం నుంచి ఇలాంటి మంచి పుస్తకాన్ని ప్రచురించడం ఆనందాన్ని కలిగిస్తుందని కవి యాకూబ్ అన్నారు. హిందూ ముస్లిముల ఆలాయ్ బలాయ్ కవిత్వం, వలస జీవులు వేదన ఇందులో ఉందని తెలిపారు. ప్రముఖ కవయిత్రి నాంపల్లి సుజాత మాట్లాడుతూ నా విద్యార్థి నేడు ఒక మంచి కవిగా గుర్తింపు తెచ్చుకోవడం గురువుగా నాకు గర్వంగా ఉందని చెప్పారు. ఈ సభలో యువ కవులు నాగిళ్ల రమేష్, తగుళ్ల గోపాల్, అనంతోజు మోహన్ కృష్ణ, కవి జాబేర్ పాషా, అతని కుటుంబ సభ్యులు, కవులు, రచయితలు పాల్గొన్నారు.

### ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి




**చార్మినార్, జూన్29,ప్రభాతవార్త**

ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కె. దామోదర్ గుప్తా అన్నారు. పాతబస్తీ దూద్‌బౌలిలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం లో ఆయన పాల్గొన్నారు. వైద్యులు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఈ కార్య క్రమంలో హైదరాబాద్ జిల్లా ఆర్య వైశ్య మహా సభ అధ్యక్షులు సరాబు లక్ష్మణ్ గుప్తా.డి. దూద్ బౌలి ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు డి. ఆనంద్ గుప్తా,ప్రతినిధులు శివ కుమార్ గుప్త. వెంకట గోపాల్ కృష్ణ గుప్త,సంతోష్ కుమార్ గుప్త తో పాటు దూద్ బౌలి ఆర్య వైశ్య సంఘం ప్రతినిధులు,సభ్యులు పాల్గొన్నారు.

## మహాన్యూస్ కార్యాలయంపై దాడి చేయటం దుర్మార్గం

### టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు సాయిబాబా

**ముషీరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** మహాన్యూస్ కార్యాలయంపై బీఆర్ఎస్ దుండగులు దాడి చేయటం దుర్మార్గమైన చర్య అని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఆరోపించారు. ఆదివారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ మీడియా ఛానెల్ అయిన మహాన్యూస్‌పై దాడిచేయటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి దాడులకు చోటు లేదని, మీడియాను ఈ విధంగా దాడులతో, బెదిరింపులతో లొంగ తీసుకోవాలని ప్రయత్నించటం మంచిది కాదని హితవు పలికారు. ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే ఇటువంటి చర్యలను ప్రజాస్వామ్యవాదులందరూ ఖండించాలని కోరారు. బీఆర్ఎస్ దుండగులు చేసిన దాడిని చంద్రబాబు నాయుడు సైతం ఖండించారని, అయినప్పటికీ చంద్రబాబు నాయుడు సమర్థిస్తున్నారంటూ అసత్య ప్రచారాలు చేస్తున్న జగదీష్‌రెడ్డికి మతి భ్రమించినట్లుందని అన్నారు. బీఆర్ఎస్ అంటే బజారు రౌడీల సంఘంగా తయారుచేశారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు నెల్లెల్ల కిషోర్, పి.బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్ పాల్గొన్నారు.

## నిరాశ్రయులకు దుస్తులు, ఔషధాలు పంపిణీ



నిరాశ్రయులకు బట్టలు అందిస్తున్న స్కైఫౌండేషన్ అధ్యక్షులు వై.సంజీవకుమార్

**ముషీరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:** నిరాశ్రయులకు, సంచార జాతుల వారికి స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుస్తులు, స్వెట్టర్లు, ఔషధాలు పంపిణీ చేశారు. ఆదివారం స్కైఫౌండేషన్ అధ్యక్షులు వై.సంజీవకుమార్ తమ సంస్థ సభ్యులతో కలసి, నగరంలోని పలు ప్రాంతాలలో రోడ్ల పక్కన ఫుట్‌పాత్‌లపై నివసిస్తూ జీవనం సాగిస్తున్న నిరాశ్రయులకు బట్టలు, ఆహార పొట్లాలతో పాటు వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఔషధాలను అందచేశారు. ఈ సందర్భంగా సంజీవకుమార్ మాట్లాడుతూ రోడ్లపై జీవిస్తున్న అనాధలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని, వర్షాలకు, చలికి వారు తీవ్ర ఇబ్బందులకు గురవటమే కాకుండా అనేక వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్కైఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు ఓ.పావని, సభ్యులు రాజేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాలు అధ్యాత్మిక కేంద్రాలు : ఎమ్మెల్యే తలసాని



2వ వార్డు రసూల్‌పురా నల్లపోచమ్మ ఆలయ ముఖ ద్వారాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**కంటోన్మెంట్, జూన్ 29 ప్రభాతవార్త:** దేవాలయాలను ఆధ్యాత్మికత దేవాలయాలుగా భావించాలని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆదివారం కంటోన్మెంట్ రసూల్‌పురాలోని శ్రీ నల్లపోచమ్మ ఆలయంలో నిర్వహించిన కుంభాభిషేకం పూజలు, ఆలయ ముఖ ద్వారం తలసాని చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు రఘురామ్, శ్యామ్, బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, బిఆర్ఎస్ నేతలు కుమార్ ముదిరాజ్, దేవులపల్లి శ్రీను, మహేశ్, దేవరాజ్ పాల్గొన్నారు.

**తెలగాణ సాంస్కృతిని చాటి చెప్పేందుకు బోనాలు . .**

తెలంగాణ సాంస్కృతిని చాటి చెప్పేందుకు బోనాల ఉత్సవాలని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మోండా డివిజన్ ఆదయ్య నగర్‌లోని 18 టెంపుల్స్‌లో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన అమ్మవారి శాఖలో తలసాని పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు ఏకాంబరం, సాయి, శేఖర్, భాస్కర్, మహేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణోత్సవం



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బండి రమేష్

**కెపిహెచ్బి కాలనీ, జూన్ 29, ప్రభాతవార్త**

కెపిహెచ్బి కాలనీ సెవెంత్ పేస్( కైతలాపూర్ )వద్ద వేంచేసియున్న రేణుక ఎల్లమ్మ అమ్మవారి కల్యాణోత్సవం ఆదివారం కన్నుల పండుగలా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై పూజలు నిర్వహించారు. అమ్మవారి కళ్యాణాన్ని తిలకించారు. ఇక్కడే వేంచేసియున్న పెద్దమ్మ తల్లి బోనాలు సైతం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 3కే రన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్



3కే రన్‌లో పాల్గొన్న నాయకులు

**నిజాంపేట్, జూన్ 29, ప్రభాతవార్త**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లీ పరిధిలోని రీచ్ హాస్పటల్ నిర్వహిస్తున్న 3కే రన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతుల్లో అన్న అవగాహన కల్పిస్తూ వందలాది మందిని ఒక చోట చేరి, ఎంతో ఉత్సాహంతో కలిసి నడుస్తూ అందరికి ఒక నూతనోత్తేజాన్ని కల్పిస్తున్నారు అన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీచ్ హాస్పిటల్ ఎండి డాక్టర్ రామకృష్ణ రెడ్డి, డాక్టర్లు చంద్రకిరణ్, సృజన రెడ్డి, అక్షయ్, నవనీత, తిరుపతి, స్థానికులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలను ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

**అడ్డగుట్ట, జూన్ 29 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు, ఆర్థికంగా నిలదొక్కుకున్న నేతలు ముందుకు రావాలని కంటోన్మెంట్ నియోజకవర్గం ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. మోండాడివిజన్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత ఆధ్వర్యంలో లోహియ నగర్‌లో ఏర్పాటు చేసిన సీసీటీవి కెమరాలు పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు, లంచ్ బాక్స్‌ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. నేరాలను అదుపు చేసేందుకు, శాంతి భద్రతలను పరిరక్షించేందుకు, దోషులను పట్టుకునేందుకు సీసీకెమరాలు ఏర్పాటు చేయడంతో పాటు అదే విధంగా పేద విద్యార్థులకు ఉచితంగా నోటు బుస్తకాలు, లంచ్ బాక్స్‌లను పంపిణీ చేసిన సంతోష్ యాదవ్‌ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఆర్.డి.నాగేశ్ యాదవ్, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

**కంటోన్మెంట్ ప్రాంతాల అభివృద్ధికి సమిష్టిగా కృషి : ఎమ్మెల్యే**

కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాల అభివృద్ధికి రాజకీయపార్టీలకు అతీతంగా సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ తెలిపారు. ఆదివారం 6వ వార్డులోని ఎస్‌బి కాలనీ, చంద్



లోహియా నగర్‌లో పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, లంచ్ బాక్స్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, కాంగ్రెస్ నేత సంతోష్ యాదవ్

లాల్ బౌలి, కుమ్మరిగుట్ట ప్రాంతాల్లో రూ. 50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న భూగర్భ డ్రైనేజీ పనులను కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ బానుక నర్మధ మల్లికార్జున్‌తో కలిసి పనులు ప్రారంభించారు. కంటోన్మెంట్ అభివృద్ధికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు సదాకేశవరెడ్డి, నాయకులు బి.ఎన్.శ్రీనివాస్, బాణాల శ్రీనివాస్ రెడ్డిలతో పాటు, కాంగ్రెస్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన కోర్ కమిటీ సభ్యులు



పదవీ బాధ్యతలు చేపట్టిన కోర్ కమిటీ సభ్యులు

**నిజాంపేట్, జూన్ 29, ప్రభాతవార్త**

గత బీసీ కోర్ కమిటీ సమావేశంలో 12, 14 డివిజలకు సంబందించి కొంత మంది బీసీ సభ్యులు నాయకత్వ బాధ్యతలు తీసుకోవాల్సి ఉన్నప్పటికీ అనివార్యకారణాలవల్ల రాలేక పోయినందున, కోర్ కమిటీ నిర్ణయించిన అవే బాధ్యతలకు ఆదివారం రోజు తీసుకోవటం జరిగిందని బీసీ కోర్ కమిటీ ఎన్ఎమ్‌సి అధ్యక్షులు గంగాధర్ తెలిపారు. ఈ సంధర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ పదవిలో విజయవంతంగా ముందుకు సాగాలని కోర్ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, దుర్గ ప్రసాద్, నర్సింహా యాదవ్ నూతన సభ్యులకు సూచించారు. అదేవిదంగా కోర్ కమిటి అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ బీసీ ఉద్యమం యొక్క ముఖ్య ఉద్దేశ్యాన్ని సమావేశానికి హాజరైన సభ్యులందరికి వివరించారు. 14వ డివిజన్ కమిటీ అధ్యక్షులుగా సైనవరపు గురుమూర్తి, ఉపాధ్యక్షులుగా బొండాడ అప్పారావు, సంయుక్త కార్యదర్శులు గాకడకట్ల రాంబాబు, భోగరాజు మల్లేష్, కమిటీ సభ్యులుగా ఇల్లూరి శ్రీనివాస రావు, టేకు ప్రసాద్, జామి కృష్ణ, యండమూరి సూరిబాబులను నియమించినట్లు తెలిపారు. అదేవిధంగా 12వ డివిజన్ నుండి కమిటీ సభ్యులుగా గోపాల్, విట్టల్, దుర్గయ్య, బాలు, ఆనంద్, శంకర్, నివర్తి, రాంబాబు గౌడ్‌లకు నియామక పత్రాలను అందజేసినట్లు గంగాధర్ వివరించారు. కార్యక్రమంలో అందుబాటులో ఉన్న కోర్ కమిటీ సభ్యులతో పాటు, మహిళా నాయకులూ వివిధ డివిజన్ల సభ్యులు హాజరయ్యారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణీ



చెక్కులను అందజేస్తున్న దృశ్యం

**జీడిమెట్ల, జూన్ 29, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీశ్రీ చిత్తరమ్మ దేవస్థానం ఆవరణలో కొండడి యాదవ రావుకు రూ. 60,000, కడలి సత్యనారాయణ కు రూ. 37,500, భల్లం ఉషారాణి కి రూ.35,000, బి.విజయరామ రాజు కు రూ. 32,500, బి.విట్టల్ కు 60,000లకు చెక్కులు పంపిణి చేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. పలు ఆహ్వానాలు, వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంది అన్నారు. సిఎంఆర్‌ఆఫ్ ఆర్థిక సహాయం నిరుపేదలకు వరంగా మారిందన్నారు. నియోజకవర్గ ప్రజలు ప్రభుత్వ సంక్షేమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్మాన్‌ఘడ్‌లో జగన్నాథ రథయాత్ర

**సైదాబాద్, జూన్ 29 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్ ఆస్మాన్‌ఘడ్‌లోని గౌతమ్ మోడల్ స్కూల్ నుండి సి కాలనీలోని విఘ్నేశ్వర కమ్యూనిటీహాల్ వరకు ఆదివారం సాయంత్రం జగన్నాథ రథయాత్రను అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానికులు పెద్ద ఎత్తున తరలివచ్చి రథయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగాల హరిగౌడ్, నిర్వాహకులు లెనిన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ సిపిఐఎం జోన్ జనరల్ బాడీ సమావేశం



సమావేశంలో పాల్గొన్న నేతలు

**అడ్డగుట్ట, జూన్ 29 ప్రభాతవార్త:**

సికింద్రాబాద్ జోన్ జనరల్ బాడీ సమావేశంలో నూతన కన్వీనర్‌గా ఆర్ మల్లేష్ ఎన్నికయ్యారు. హైదరాబాద్ సిపిఎం నగర కార్యదర్శి ఎం వెంకటేష్ గారు కార్యవర్గ సభ్యులు ఎం శ్రీనివాస్ గారు హాజరై వారు నూతన కమిటీని ప్రకటించారు. నూతన కన్వినింగ్ కమిటీ సభ్యులుగా ఎం అజయ్ బాబు, ఏం గోపాల్, మధు ఎల్లయ్య, శారద, అంజమ్మ, ప్రభాకర్ సభ్యులుగా నియమించారు. ఈ సమావేశానికి సీనియర్ నాయకులు నర్సయ్య, పార్టీ సభ్యులు వెంకటేష్, లలిత, వసంత, సరోజ, దీపా, లక్ష్మీ, రామచందర్, పాషా, పోచయ్య, భాగ్య, ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు

## ఒకే దేశం ఒకే ఎన్నికతో అభివృద్ధి వేగవంతం

### -బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ

**సైదాబాద్, జూన్ 29 ప్రభాతవార్త:** ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం వల్ల ప్రభుత్వ యంత్రాంగం, పాలకులు పూర్తి స్థాయిలో అభివృద్ధి మీద దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ అన్నారు. సైదాబాద్ డివిజన్ ఎస్‌బిహెచ్ ఎ కాలనీలో జరిగిన 'ఒకే దేశం..ఒకే ఎన్నిక' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాణి రుద్రమ మాట్లాడుతూ తరచుగా ఎన్నికలు జరగడం వల్ల అభివృద్ధికి ఆటంకం కలుగుతుందన్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న విప్లవాత్మకమైన సంస్కరణల్లో ఒకే దేశం ఒకే ఎన్నిక కూడా ఒక భాగమని అన్నారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణ, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొత్తకాపు రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి



జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్

**సైదాబాద్, జూన్ 29 ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ పథకాలను సేవాదళ్ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ అన్నారు. ప్రతి నెల చివరి ఆదివారం జాతీయ పతాకాన్ని ఎగురవేసే ఆనవాయితీని కొనసాగిస్తున్న సేవాదళ్ ఈ ఆదివారం ఎల్‌బినగర్‌లో నిర్వహించిన జాతీయ పతాకావిష్కరణకు సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి సురేందర్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రమాకాంత్, ఎల్‌బినగర్ అధ్యక్షుడు అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి ఫ్లై ఓవర్‌కి పిజెఆర్ పేరు పెట్టడం హర్షణీయం : బండి రమేష్



పిజెఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న బండి రమేష్

**కెపిహెచ్బి కాలనీ, జూన్ 29, ప్రభాతవార్త**

సీఎల్పీ నాయకుడు మాజీ మంత్రి పి జనార్దన్ రెడ్డి సేవలను స్మరిస్తూ గచ్చిబౌలి ఫ్లైఓవర్ అవుటర్ రింగ్ రోడ్‌కి పిజెఆర్ పేరు పెట్టినందుకు ఆదివారం బాలానగర్‌లోని ఆయన విగ్రహానికి పార్టీ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పిజెఆర్ విగ్రహానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పాలాభిషేకం నిర్వహించారు. పీజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక నాయకుడిగా పిజెఆర్ పేద ప్రజలకు అందించిన సేవలను స్మరించుకున్నారు. అన్నా అంటే నేనున్నా అంటూ నిరంతరం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉన్న పీజేఆర్ సదా చిరస్మరణీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, అభిమానులు, మహిళ నాయకురాలు యూత్ నాయకులు పాల్గొన్నారు.

## పనులపై దృష్టిపెట్టక పోతే కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తాం



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజాసింగ్, కార్పొరేటర్ జి.శంకర్‌యాదవ్‌లు

**బేగంబజార్, జూన్ 29ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను పరిష్కరించేందుకుగాను తాము ఎల్లప్పుడు అందుబాటులో ఉంటున్నామని గోషామహల్ నియోజకవర్గం బిజెపి శాసన సభ్యులు టి.రాజాసింగ్, కార్పొరేటర్‌గొంటి శంకర్‌యాదవ్‌లు పేర్కొన్నారు. డివిజన్ పరిధిలోని అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని పలు ఆలయాల వద్ద అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు. ఆలయాల వద్ద చేపట్టే పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరంగా చర్యలు తీసుకునే విధంగా కమీషనర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో గొల్కొండ జిల్లా బిజెపి మాజీఅధ్యక్షులు వి.పాండుయాదవ్, వి.గణేష్‌యాదవ్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ఇంకొక్కరి జీవితంలో వెలుగులు నింపాలి

**కెపిహెచ్బి కాలనీ, జూన్ 29, ప్రభాతవార్త**

పేద ప్రజలందరూ ఉచిత వైద్య శిబిరాల సేవలు సద్వినియోగం చేసుకోవాలనీ టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. బాలాజీనగర్ డివిజన్ వివేక్ నగర్‌లోని శ్రీ చైతన్య స్కూల్‌లో సనాతన ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ ఎస్ఈఏ యూత్ వింగ్ యువ ధ్వని, శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీశ్రీ హోలిస్టిక్ హాస్పిటల్స్, లయన్స్ క్లబ్ హైదరాబాద్ బుధపూర్ణిమ, క్లోవ్ డెంటల్ హాస్పిటల్, యువాన్ హెల్త్ లాబ్స్ సంయుక్త సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని సత్యం శ్రీరంగం ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఉచితంగా వైద్య సేవలు అందించడం చాలా గొప్ప పరిణామం అని అన్నారు. ఎంతో మంది వ్యాధిని గుర్తించలేక వైద్యానికి దూరమవుతూ అనేక రోగాల బారిన పడుతున్నారని, రోగికి వచ్చిన వ్యాధిని గుర్తించలేక హాస్పిటల్‌కి వెళ్లే స్థోమత లేక దుర్భరమైన జీవితం గడుపుతూ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరు తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని ప్రమాదాలు సంభవించినప్పుడు, ఆపద సమయంలో రక్తం ఎంతో అవసరం అవుతుందని అన్నారు. అందుకు ప్రతిఒక్కరు



దాతలను అభినందిస్తున్న డా. సత్యం శ్రీరంగం

రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈఏ వ్యవస్థాపకులు ముళ్లపూడి అమిత్, మహిళా విభాగం కార్యదర్శి శిరీష పుల్లే, ఏపీ ప్రసన్న, యువజన విభాగంప్రధాన కార్యదర్శి గౌతమ్ వలివేటి, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, యువ ధ్వని కన్వీనర్ పవన్ తివారి, కో కన్వీనర్ యామిని కాళీమాత, సమన్వయకర్త శ్రవణ్ కశ్యప్ శ్రీవాస్తవ, ఎంఎస్ఎన్ మూర్తి, లక్ష్మి మోహన్, రాఘవ, శ్రీధర్ వట్టికోట, శశి పీసపాటి, పవన్, ఫణికుమార్, చందు కాళీమాత, శశి హరి, పవన్, జేస్వంత్, వరుణ్, బాలసుబ్రమణ్యం, తదితలులు పాల్గొన్నారు.

## ఐక్యంగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**పేట్ బషీరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త**

ఐక్యంగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం 132 జీడిమెట్ల డివిజన్ బృందావన్ కాలనీలో 91 లక్షలతో అభివృద్ధిచేసిన పార్కును బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివారు ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి, నూతన కాలనీలలో మౌలిక వసతులకు గత పదేళ్ళ కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలను వెచ్చించి అభివృద్ధి పరిచామని అన్నారు. అభివృద్ధిలో భాగంగా బృందావన్ కాలనీలో మిషన్ భగీరథ ద్వారా మంజీరా నీటి సదుపాయం, వీధి దీపాలతో పాటు పార్కు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. చేసిన అభివృద్ధిని చూసి కుత్బుల్లాపూర్ ప్రజలు 2023లో జరిగిన ఎన్నికల్లో 85576 ఓట్ల భారీ మెజార్టీతో అఖండ విజయాన్ని అందించారని, నియోజకవర్గ ప్రజలకు సేవ చేసేందుకు తాను ఎప్పుడూ సిద్ధమేనని అన్నారు. కాలనీ వాసులంతా ఐకమత్యంగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమని, బృందావన్ కాలనీ అభివృద్ధి నా బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ తారా చంద్రా రెడ్డి, బృందావన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రవి గౌడ్,



పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద

ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి రమణ కుమార్ రాజు, కోశాధికారి జోగారావు, సంయుక్త కార్యదర్శి నవీన్, కార్యనిర్వాహక కార్యదర్శి వంశీ, సలహాదారులు రాజేష్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రమేష్, శ్రీనివాస్, విశ్వనాథం, జిలాని, రిత్విక్ రాజశేఖర్, కేఎస్ఆర్ సురేంద్ర, రాజేష్, సత్తి కోడా, హరికృష్ణ, ఫెరోజ్, రవీందర్ రెడ్డి, మహేష్, శ్రీకాంత్, కార్తీక్, మురళీ, సుబ్బయ్య, సతీష్, ప్రవీణ్, వినీష్, చంద్ర, రాజు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, తోకల నగేష్, మాధవ్ రెడ్డి, నదీమ్ రాయ్, యేసు, కాలే గణేష్, బాల మల్లేష్, శ్రీకాంత్, విజయ్ హరీష్, మహిళా నాయకురాలు శ్రీదేవి రెడ్డి పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు మాత్రమే పర్మిట్లు ఇవ్వాలి



మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బొకే అందిస్తున్న కెకెసి, ఆటో నాయకులు

**సైఫాబాద్, జూన్ 29 ప్రభాతవార్త:** ఆటో డ్రైవర్లందరికి ఆటో పర్మిట్లు ఇవ్వాలని అఖిల భారత అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి), ఆటో యూనియన్ నాయకులు ఆదివారం నాడిక్కడ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కెకెసి నాయకులు కౌషల్ సమీర్, పింగలి సంపత్‌రెడ్డి, రుద్రక్ష మల్లేష్ తదితరులు మంత్రిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫోర్ వీలర్ లైసెన్స్ కలిగిన ఆటో పర్మిట్‌కు అవకాశం ఇవ్వరాదని, నగరంలో చాలా మంది ఫోర్ వీలర్ లైసెన్స్ కలిగి ఉన్నారని, దీంతో పూర్తిస్థాయిలో పర్మిట్లు ఫైనాన్సర్ల చేతిలోకి వెళ్ళే అవకాశం ఉందన్నారు. ఆటో పర్మిట్లపై ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం త్రీవిలర్స్ లైసెన్స్ కలిగిన వారికే పర్మిట్లు ఇచ్చిందని వారు గుర్తుచేశారు. ఈ ప్రజా ప్రభుత్వం కూడా ఆదే విధంగా అవకాశం కల్పించాలని కోరారు. అలాగే ఇతర డిమాండ్లను అమలు చేయాలని వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు. మంత్రిని కలిసిన వారిలో సామెల్, రామ్, ఫారుక్, సత్యనారాయణ, శరత్, నజీర్, ఉమర్, అజీమ్ తదితరులు ఉన్నారు.

**అడ్డగుట్టలో ఎమ్మార్పీఎస్‌ను మరింత బలోపేతం చేయాలి**

**అడ్డగుట్ట, జూన్ 29 ప్రభాతవార్త:** సికింద్రాబాద్ అడ్డగుట్టలో ఎమ్మార్పీఎస్‌ను మరింత పటిష్టం చేసేందుకు రాజకీయ పార్టీలకు అతీతంగా పనిచేయాలని సికింద్రాబాద్ ఇన్‌ఛార్జి వేణుగోపాల్ మాదిగ, ఎన్.విజయరావ్ మాదిగ, ఇ.వెంకటే స్వామి మాదిగలు పిలుపునిచ్చారు. ఆదివారం అడ్డగుట్ట ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్, ఎం.ఎస్.పి. నూతన అధ్యక్షులుగా మెద బాబు మాదిగ, ఉపాధ్యక్షులుగా ఎం.దశరత్ మాదిగ, అధికార ప్రతినిధిగా పి.నర్సింగ్ మాదిగ, ప్రధాన కార్యదర్శి గోనె శ్రీనివాస్ మాదిగలను నియమించినట్లు వారు తెలిపారు.

## మిద్దె మైసమ్మతల్లి బోనాల కార్యక్రమంలో శంభీపూర్ క్రిష్ణ



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

**దుండిగల్, జూన్ 29, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ దుండిగల్‌లో కుమ్మరి సంఘం వారు ఆదివారం శ్రీశ్రీశ్రీ మిద్దె మైసమ్మతల్లి బోనాల జాతర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారిని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయను మాట్లాడుతూ బోనాల జాతర కార్యక్రమంలో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ జెనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, నాయకులు హనుమంత్ రెడ్డి, ముత్యం రెడ్డి, పిట్ల కృష్ణ, మధుసూదన్, ఆకుల మధు, వీరేష్, రాజు, రమేష్, సత్యనారాయణ, ఆంజనేయులు, శ్రీశైలం, రాజు, రవి, కృష్ణ, మరియు కుమ్మరి సంఘం సభ్యులు, స్థానిక నాయకులు, గ్రామస్థులు, పాల్గొన్నారు.

**ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలి : మురళీ ముదిరాజ్**

**కంటోన్మెంట్, జూన్ 29 ప్రభాతవార్త:** ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఆరోగ్యంగా జీవించాలని కంటోన్మెంట్ లాల్ బజార్ శ్రీ మహంకాళి దేవాలయం అధ్యక్షులు మురళీ ముదిరాజ్ తెలిపారు. టైగర్ అసోసియేషన్ ప్రతినిధులు అనుభవ్ శర్మ, గణేష్ యాదవ్ బృందం ఆధ్వర్యంలో ఆదివారం లాల్ బజార్ చౌరస్తాలోని ఆలయంలో నిర్వహించిన 108 కళశాల అభిషేకం, అలంకరణ వంటి పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు నాగినేని సరితలతో పాటు భక్తులు పాల్గొన్నారు.


**IN THE COURT OF HONBLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE MEDCHAL - MALKAJGRI DIST.: AT : MALKAJGIRI**

**O.S.No. 472 OF 2025**

Between;

**1. Annie Munuswamy,** W/o. Late Benu Kumar Munuswamy,

**2. Aadarsh Jason,** C/o. Benu Kumar, Both Residence of R/o,14-193 Raja Srinivas Nagar near Siddhi Vinayaka Temple Mirjalguda, VTC Malkajgiri, PO, Malkajgiri Sub Dist Malkajgiri Dist.- 500047.

...Plaintiffs

**AND**

**1. Tashildhar Office**

VTC Malkajgiri, PO Malkajgiri, Sub Dist Malkajgiri Dist K.V.Ranga Reddy 500047.

**2. All Concerned** Defendants

To,

**All Concerned**

Please take this Notice that the plaintiffs herein has file the above SUIT FOR DECLARATION TO DECLARE THE PLAINTIFFS ARE THE LEGAL HEIRS OF THE DECEASED BENU KUMAR MUNUSWAMY, who died intestate on 26/01/2023, the above said case is posted to **16/07/2025 at 10.30 am** in the above court, if any body is having a claim or objection may approach this Honble court with valid documents, either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in our absence.

**(BY ORDER OF THE HON'BLE COURT)**

**Ch. VANDANA MALATKAR,** Advocate, Plot No. 11, Samrat Colony, West Marredpally, Secunderabad. **Cell: 9848875075**

**IN THE COURT OF THE II ADDITIONAL SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT : MALKAJGIRI**

**O.S.NO. 260 OF 2023**

**Between:-**

Sri Varanasi Srikant and two others ...Plaintiffs

**AND**

The Tahsildar, Kapra Mandal, And another ...Defendants

To

All concerned ...Defendant No.2

The general public are hereby informed that the plaintiffs in the above suit namely (1) Sri. Varanasi Srikant, (2) Smt Sailaja Varanasi, (3) Sri. Varanasi Srikrishna, children of Late Smt.V.Subbalaxmi, have filed the above suit for a Declaration to declare that they are the legal heirs to their mother Late. Smt V.Subbalaxmi who died on 24.03.2006 in respect of the property property of Residential Duplex House bearing No.1-4-210/34 consisting of Ground floor and First floor with a total plinth area of 2392 Sq.ft. on Plot bearing No.34, admeasuring 300 Sq.yards., in Survey Nos. 505, 589 and 561 situated at Nethaji Nagar, under Khapra Municipality and Mandal, Ranga Reddy District Now GHMC Kapra Circle, Medchal-Malkajgiri. If any person is having any claim or objections to it, they shall appear before the above court on 02.07.2025 at 10.30 am and file objections. Please note that if no objections are filed, it will be treated that there are no objections and the court will pass appropriate orders in the matter.

**//BY ORDER OF THE COURT//**

**Sd/-P.VENKATESWARA RAO** Advocate

G-3, Sasirekha Apartments, Trimulgherry "X" Roads, Secunderabad - 500 015 **Cell: 9391015458**

**IN THE COURT OF HONOUBLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT: AT HAYATHNAGAR**

**O.S.NO. 454 OF 2025**

BETWEEN:

**N. Mohan Rao & others ...PLAINTIFFS**

AND

**The Thasildhar & another ...DEFENDANTS**

TO

**All Concern (Defendant No.2)**

**NOTICE**

Take notice that the Plaintiffs filed the above Suit for declaration to declare them as legal heirs of deceased Nancherla Latha @ N. Latha @ N. Latato succeed his estate i.e. **SCHEDULA 'A' PROPERTY :** All that the part and parcel of Plot No.348 in Survey No.266 admeasuring 194 sq. Yards or 162.2 sq. Meters situated at Abdullapur Village, the then Hayathnagar Mandal, at present Abdullapurmet Mandal, R.R. District, bounded by : NORTH : Plot No.349; SOUTH : Plot No.347; EAST : 80 feet wide road; WEST : 30 feet wide road; **SCHEDULE 'B' PROPERTY :** All that the part and parcel of open Plot No.554 admeasuring 440 sq. Yards or 367.88 sq. Meters in Survey Nos.701, 714, 718, 720, 721, 722, 723 and 724 situated at Pochampally Village, Grampanchayath, Pochampally Mandal, Prajaparishat Pochampally, Yadadri Bhongiri District the then Nalgonda District, bounded by :NORTH : Plot No. 555, SOUTH : 33 feet wide road; EAST: 33 feet wide road; WEST : Plot No.553; against you and another and the same is posted to **29/07/2025.** That if any person/s have any objection, such person/s may appear on **29/07/2025 at 10.30 AM** before the above Hon'ble Court either in person or through Advocate, otherwise, the matter will be decided in your absence.

By order of the Hon'ble Court

**MANCHALA SHANKARAIAH ADVOCATES**

H. No. 4-9-159, Hayathnagar, R.R. District. **Phone No. 8978757339**

**COUNSEL FOR PLAINTIFFS**

## వర్షాల కోసం ఎల్లకొండ ప్రజల ప్రత్యేకపూజలు



**నవాబుపేట జూన్ 29,ప్రభాతవార్త** : మండల పరిధిలోని ఎల్లకొండ గ్రామస్తులు వరుణదేవుడి కరుణ కోసం ముచుకుందా నది ఒడ్డున ఉన్న శివలింగాని ఆదివారం భక్తిశ్రద్ధలతో వరద పాయసం ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాలు కురువకపోవడంతో ఖరీఫ్ పంటలు వాడిపోతున్నాయని వరుణదేవుడు కరుణించాలని వేడుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామం నుండి మల్లన్న దేవుడి సేవతో భక్తిగీతాలను ఆలపిస్తూ ఊరేగింపుగా ముచుకుందా నదికి చేరుకుని నిర్దేశించిన స్థలంలో మల్లన్న పతిమను ఏర్పాటు చేసి వరద పయాసం సమర్పించి భక్తి శ్రద్ధలతో పాయసం ప్రసాదాన్ని ఆరగించి వర్షాలు దండిగా కురువాలని వరుణ దేవుడిని వేడుకున్నారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో ప్రజలు అనాదిగా ఈ విధానాన్ని ఆచరిస్తూ వర్షాల కోసం ప్రత్యేక పూజలు చేస్తారు. అదేవిధంగా కప్పను రోకలి బండకు వేలాడ దీసి భక్తిభావంతో మహిళలు ప్రతి ఇంటికి వెళ్ళి బిక్షాటన చేసి వచ్చిన ధాన్యాన్ని పాయసంగా వండి బండపై పోసి నేరుగా నాలుకలతో ఆరగించే సాంప్రదాయం కూడా ఉంది. అంతేకాకుండా శివాలయాల్లో శివలింగాలకు జలాభిసేకం చేయడం కూడా రివాజు. జూన్ నాలలో అత్యల్ప వర్షాలు నమోదు కావడంతో విత్తనాలు విత్తిన రైతులు వర్షాల కోసం ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ వరుణ దేవుడి కటాక్షం కోసం పాటుపడుతున్నారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ భరత్‌రెడ్డి, పూజారి శ్రీపాల్ పాల్గొన్నారు.

## విష పురుగులకు నిలయమైన హైస్కూల్



**నందిగామ జూన్29 ప్రభాతవార్త:**అసలే వర్షాకాలం. సీజనల్ వ్యాధులు ప్రబలే ఆస్కారం. పాఠశాల పరిసరాలు పిచ్చి మొక్కలతో నిండి విషపురుగులకు నిలయంగా మారింది. అభము శుభము తెలియని విద్యార్థులు క్రికెట్ ఆడుతూ బంతి కోసమో,మలమూత్రల కోసమా వెళ్లి ప్రమాదాల బారిన పడే అవకాశాలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చొరవ చూపి పారిశుద్ధ సిబ్బంది చేత పాఠశాల పరిసరాలు శుభ్రం చేయించాలని గ్రామస్తులు కోరుతున్నారు..

## ఘనంగా సాయిచంద్ వర్ధంతి



**కడ్తాల్, జూన్ 29, ప్రభాత వార్త** : తెలంగాణ మలి దశ ఉద్యమంలో దివంగత తెలంగాణ ఉద్యమ కారుడు, మాజీ గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్‌మోర్యాపోషించినపాత్ర,అందించిన సేవలు మరువలేనివని, ఆయన సేవలు చిరస్మరణీయమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సాయిచంద్ ద్వితీయ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు సింగిల్ విండో చైర్మెన్ గంప వేంకటేష్ గుప్తా, మాజీ జడ్పీటీసీ జరుపుల దశరథ్ నాయక్, మాజీవైస్ ఎంపిపి బావండ్లపల్లి ఆనంద్ తో కలిసి, సాయిచంద్‌చిత్రపటానికి,ఆయనపూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కంబాల పరమేష్ మాట్లాడుతూ, తన ఆటపాటలతో తెలంగాణ ఉద్యమంతో పాటు, తెలంగాణ పునర్నిర్మాణంలో సాయిచంద్ విశేషమైన పాత్ర పోషించారని ఆయన సేవలను కొనియాడారు. తెలంగాణ ఉద్యమంలో తన ప్రతిభావంతమైన గొంతుతో ప్రజలహృదయాలనుదోచిన ఓ గొప్ప గాయకుడు సాయిచంద్.తనపాటతోఉద్యమ జ్వాలను రగిలించిన మాన్యుడుని. ఆయన పాడిన పాటలు తెలంగాణ ప్రజల ఆత్మగా మారి ఉద్యమాన్ని మరింత బలపరిచాయని పేర్కొన్నారు.ఆయన ఆలపించిన ఉద్యమ పాటలు,ఉద్యమ గీతాలు తెలంగాణ పోరాట జ్వాలలను రేకెత్తించిందని, తెలంగాణ ప్రజలకు ప్రేరణనిచ్చిందని, తెలంగాణ రాష్ట్ర సాధనకు బాటలు వేసిందన్నారు. విప్లవ గీతాలతో ఉద్యమాన్ని నడిపించి, కళాకారుడిగా, ఉద్యమకారుడిగా, జీవితాంతం పోరాడి, తెలంగాణ చరిత్రలో తన పేరును స్థిరస్థాయిగా పాటలతో తనకు తానే చెక్కుకున్న అభ్యుదయ అక్షర శిల్పి సాయి చంద్ అని ఆయన సేవలను స్మరించుకున్నారు.¨ జోగు వీరయ్య ఎల్ ఎన్ రెడ్డి లచ్చి రామ్ నాయక్ ఆనంద్ తులసి రామ్ యాదయ్య సిహెచ్ మహేష్ అంజి పుట్టి శ్రీన రమేష్ రామాచంద్రయ్య శ్రీకాంత్ సురేష్ ప్రశాంత్ రాములు.. కార్యకర్తలు సాయిచంద్ అభిమానులు పాల్గొన్నారు.

## విజయవంతమైన వైద్య శిబిరం



**ఆమనగల్లు, జూన్29, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలం చెన్నంపల్లి గ్రామంలో కళ్ళు విక్రమ్‌రెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. నీలాద్రి ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని విక్రమ్‌రెడ్డి ప్రారంభించారు. దాదాపు 250 మంది శిబిరంలో పాల్గొని ఆరోగ్య పరీక్షలు పొందారు. బిపి, షుగర్, థైరాయిడ్‌తోపాటు జనరల్ చెకప్‌లు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన ప్రారంభ సమావేశంలో కళ్ళు విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ జన్మభూమి మీద ఉన్న మక్కువతోనే ఉచిత ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఆరోగ్య పరిరక్షణకు ప్రతిఒక్కరూ ప్రాధాన్యతనివ్వాలని, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతతో ఆరోగ్యంగా జీవించగలమని తెలిపారు. ఉచిత వైద్య శిబిరం పేదల నుండి ప్రసంశలు రావడం సంతోషంగా ఉందనికళ్ళువిక్రమ్‌రెడ్డిహర్షంవ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు కాంగ్రెస్ పార్టీ మండల ధ్యక్షుడు తెల్గమళ్ళ జగన్, కళ్ల రాంరెడ్డి, జితేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మల్లిఖార్జున్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి,నారోజుభాస్కర్,రామలింగం,కొండల్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, అల్వాల్‌రెడ్డి, శంకరయ్య, తెల్లమల్లరవి, శ్రీధర్, విజేందర్, మహేశ్, మల్లేశ్, నరేష్,అబ్బురాములు,రవిందర్, నరేషు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తరలింపు పై ఉన్నతస్థాయి విచారణ చేయిస్తాం

**బిజెపి సీనియర్ నాయకుడు, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం**

**షాబాద్, జూన్ 29, ప్రభాతవార్త:**ఒక పార్టీ నాయకులకు కొమ్ముకాస్తూ, ఇతర పార్టీ వారిపై తమ అధికారాన్ని ప్రయోగిస్తూ ఇబ్బందులు పెడుతున్నాడని ఆరోపించారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చట్టానికి లోబడి ప్రభుత్వ పథకాలను ప్రజలందరికీ సమానంగా అందేలాగ చూడాల్సి న అధికారి, కాంగ్రెస్ పార్టీ నాయకునిగా పనిచేస్తున్నాడన్నారు. హైతాబాద్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 8లోని ప్రభుత్వ భూమిలో నిరుపేదలైన కొందరు తమకు అసైన్ చేసిన భూమిలో గత పది ఇరవై సంవత్సరాలనుండి ఇండ్లు,షెడ్లు నిర్మించుకొని ఉపాధి పొందుతున్నారని తెలిపారు. వారివి అక్రమ కట్టడాలు కట్టుకున్నారంటూ, వారికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కూల్చివేయడం ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీకిచెందినవారివికూల్చివేయడం,కాంగ్రెస్‌పార్టీకిచెందినవారివి వదిలివేయడం తోనే తాసిల్దార్ అనుసరిస్తున్న పక్షపాత ధోరణి అర్థమవుతుంద న్నారు. కంపెనీలకుమట్టిని అమ్ముకుంటున్న మాఫియాకు కొమ్ముకాస్తూ పెదవేడు, సోలిపేట గ్రామాల్లోని ప్రభుత్వ భూములను గుల్ల చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రజలని ఇబ్బందులు పెడితే



ఊరుకునేది లేదని హెచ్చరించారు. హైతాబాద్ అక్రమ కూల్చివేతలపై, అక్రమంగా మట్టి తరలింపులపై ఉన్నత స్థాయి ఎంక్వయిరీకి పోతామన్నారు. చేవెళ్లఎంపీ విశ్వేశ్వర్‌రెడ్డి, రఘునందన్ రావు, ఈటెల రాజేందర్,కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిలదృష్టికితీసుకువెళ్తామన్నారు.పార్టీ మండల మాజీ అధ్యక్షుడు కిరణ్, నాయకులు వైభవ్ రెడ్డి, రాఘవేందర్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు సతీష్, తదితరులు ఉన్నారు.

## ఆధైర్య పడొద్దు అండగా ఉంటాం

**దేపల్లె మల్లేష్ గౌడ్ కు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే**



కాంగ్రెస్ నేత మల్లేష్ గౌడ్ కు నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే తదితరులు

**నందిగామ జూన్ 29 ప్రభాతవార్త:**అస్వస్థకు గురై అకాలంగా మృతి చెందిన అంతిరెడ్డి గూడ కాంగ్రెస్ సీనియర్ నేత, దేపల్లె మల్లేష్ గౌడ్ దశదినకర్మలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకుడు మల్లేష్ గౌడ్ మృతి పార్టీకి తీరని నష్టం అన్నారు. కుటుంబీకులు అధైర్య పడొద్దని, కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, దేపల్లె కుమార్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శంకరయ్య గౌడ్, పసుల బుచ్చయ్య, నవపేట్ రవీందర్ గౌడ్, కుందారం వెంకట్ రెడ్డి, రామస్వామి,బి కృష్ణ, సురేష్ ,సి కృష్ణ గౌడ్, అంజి యాదవ్, శివ గళ్ళ సుమన్, గంగిశెట్టి శ్రీశైలం, పసుల పాండు లు ఉన్నారు.

## ప్రతితండాకు స్వచ్ఛమైన నీటిని అందిస్తాం

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి**



**ఆమనగల్లు, జూన్29, ప్రభాతవార్త:** ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతితండాకు ఉచితంగా మినరల్ ప్లాంట్ నిర్మిస్తున్నట్లు ఐక్యత ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్, టాస్క్ సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ప్రజాసేవే పరామావధిగా చేపడుతున్న ఐక్యత సేవలు భావితరాలకు ఉపయుక్తకరంగా ఉంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ఆమనగల్లు మున్సిపాలిటీ ఎర్రబిక్యతండాలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 1.50లక్షల నిధులతో ఉచితంగా ఏర్పాటు చేసిన నీటి శుద్ధి యంత్రం కేంద్రాన్ని ఆదివారం సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అంతకుముందుతండావాసులతో కలిసి హనుమాన దేవాలయంలో పూజలు నిర్వహించారు. నీటిశుద్ధి యంత్రాన్ని ప్రారంభ సమావేశంలో సుంకిరెడ్డి మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు నుదృష్టిలో పెట్టుకుని ఐక్యత ఫౌండేషన్ సేవలందిస్తున్నాయన్నారు. విద్య, వైద్యంతోపాటు ఆరోగ్య సంరక్షణ చర్యలు ప్రారంభించినట్లు ఆయన వివరించారు. రాబోవు రోజులలో ప్రతితండాలో నీటిశుద్ధి యంత్ర కేంద్రాలను ఏర్పాటు చేస్తానని ఆయన హామి ఇచ్చారు.కాగా సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఉదారతను గిరిజన వాసులు కొనియాడారు. కాంగ్రెస్‌పార్టీ మాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు, సీనియర్ నాయకులుబొబ్బిలి,రాజశేఖర్, కృష్ణ, బిచ్చ, మోత్య, సక్క, హనుమంతు, నంగ్రియ, గంగ్య, హర్య, రాములు, శ్రీను, పండు, రమేశ్, భాస్కర్, సికిందర్, శివ, లాలు, శ్రీను, కుమార్, చిన్న, భాస్కర్,వినోద్ ఉన్నారు..

## ప్రాణవాయువు అందించే ప్రత్యక్షదైవాలు వృక్షాలు



వెంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటుతున్న నాయకులు

**నవాబుపేట జూన్ 27,ప్రభాతవార్త :**
ప్రాణం పోసిందిదైవమైతేప్రత్యక్షంగా ప్రాణవాయువును అంధించి సకల జీవరసులను బతికించేవి వృక్షసంపదని బిజెపి నాయకులు అన్నారు. ఆదివారం తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చిట్టిగిద్ద వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలో, గ్రామ పంచాయాతీ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి మోది పిలుపు మేరకు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. విధిగా ప్రతి పౌరుడు ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని వారు పులుపు పిచ్చారు. సకల జీవరాసులతో మమేకమైనా వృక్ష సంపదను గొడ్డలి వేటుకు బలిచేయడం సముచితం కాదని ప్రత్యక్షంగా పరోక్షంగా వృక్ష సంపదను కొల్లగొట్టే శక్తులను అడ్డుకోవాలని వారు పిలుపు నిచ్చారు. వేసవి కాలంలో విరివిగా వృక్షాలను నరికివేస్తూ సొమ్ము చేసుకునే వారి సంఖ్య రోజురోజుకు అధికమవుతోందనిఈఅఘాహిత్యాన్నిస్వఛ్చందంగా అడ్డు కోవాలని వారన్నారు. ప్రాణాలతో ముడిపడిన వృక్ష సంపదను విధిగా కాపాడుకోవాలని అవకాశం ఉన్నప్రతి స్థలంలో మొక్కలు నాటి పార్యావరణ సయతుల్యతను కాపాడాలని పచ్చధనంపంచాలనివారన్నారు.పార్టీమండల అధ్యక్షుడు శ్రీకాంత్, జిల్లాసోషల్‌మీడియాఅధ్యక్షుడుప్రభాకర్‌రెడ్డి,కార్యదర్శి సారజగన్, దళిత మోర్చాజిల్లాప్రధానకార్యదర్శి శ్రీధర్,సీనియర్‌నాయకులు పదార్మరావు, రాంరెడ్డి, నర్సింహచారి, విసు, శేఖర్‌రెడ్డి, ధిరత్‌రెడ్డి శ్రీనివాస్, అరుణ్, మల్లారెడ్డి,శ్రీహరి,మణికంఠ,ప్రభాకర్‌చారి,పాల్గొన్నారు.

## పాల ఉత్పత్తిదారుల సంఘంలో ఇద్దరు డైరెక్టర్ల ఎన్నిక

**దోమ,జూన్29 ప్రభాతవార్త:**దోమ మండల కేంద్రములోని పాల ఉత్పత్తి దారుల పరస్పరసహకార సంఘం ఇద్దరు డైరెక్టర్ల ఎన్నిక కోసం ఆదివారం నాడుసంఘం ఆవరణలో సంఘం సభ్యులతో ఎన్నికలు నిర్వహించారు. సంఘంలో 176 మంది సభ్యులు ఉండగా 173 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఇద్దరు డైరెక్టర్ల ఎన్నికకోసం కాంగ్రెస్‌పార్టీ బలపరచిన ఇద్దరు వ్యక్తులు, బీఆర్ఎస్ పార్టీ బలపరచిన ఇద్దరువ్యక్తులు పోడిపడినారు. వీరిలోనేనావత్‌బుగ్యాకు(కాంగ్రెస్)(101) జాకారం నారాయణకు (కాంగ్రెస్)(94) నేనావత్ తారీయాకు (బీఆర్ఎస్) (72) గద్దె వెంకటయ్యకు (బీఆర్ఎస్)(53),సాదించగా అదికఓట్లు సాధించిన నేనావత్ బుగ్యా, జాకారం నారాయణ ఇద్దర డైరెక్టర్లు గెలుపొందినట్లు ఎన్నికల అధికారిబిచ్చిరెడ్డి తెలిపారు. సోమవారంసంఘం ఆవరణలో పదిమంది డైరెక్టర్ల సమక్షములో అధ్యక్షఎన్నిక జరుగుతుందనిఆయన తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు గెలవడంతో పార్టీ నాయకులు మాలిశివకుమార్‌రెడ్డి ,కార్యకర్తలు గెలిచినడై రెక్టర్లను సన్మానించిఅంబెద్కర్ చౌరస్తాలో సంబురాలు జరిపారు. పాలసంఘం ఎన్నికల్లోసంఘం కార్యదర్శి కేతకిలింగం, రాములు ,రాంచంద్ర య్య,పాల్గొనగా దోమ పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పరస్పర సహకారంతోనే ప్రగతి సాధ్యం

**-సంఘం రజతోత్సవ వేడుకలో**
**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి**

**అత్తాపూర్ జూన్29,ప్రభాతవార్త :** మార్కండేయనగర్‌లోని సత్యసాయి పరస్పర సహాయక సహకార పొదుపు సంఘం లిమిటెడ్ పాలక మండలి సంకల్పించిన ఫంక్షన్ హాల్ నిర్మాణానికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని రాజేంద్రనగర్ శాసన సభ్యుడు టి. ప్రకాష్ గౌడ్ హామీ ఇచ్చారు. ఆదివారం శివరాపల్లి ప్రజా భవన్లో సత్యసాయి పొందుపు సంఘం అధ్యక్షుడు పగిడిమర్రి సూర్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఆ సంఘం రజతోత్సవ మహ సభలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ , మైలార్దేవ్పల్లి కార్పొటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ,ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. 25 ఏళ్ల క్రితం స్థాపించిన సత్యసాయి పొదుపు సంఘం నెలకు రూ.30 పొదుపుతో ప్రారంభమై 664 మంది సభ్యులకు సేవలందిస్తు ఐదు కోట్ల టర్నోవర్తో అభివృద్ధి పథంలో కొనసాగడం సంతోషకరంగా ఉందన్నారు. ఈసందర్భంగా సంఘ వ్యవస్థాపక కార్యదర్శి, సలహాదారుడు గద్దె యాదగిరి, సలహాదారులు ఏర్వ సత్యనారాయణ, గద్దె క్రిష్ణ, పగిడిమర్రి వాను, సంఘం ఉపాధ్యక్షుడు మునగపాటి విష్ణు, ప్రధానకార్యదర్శి కోట శ్యామ్ కుమార్, సహాయ కార్యదర్శి కర్నాటి శ్రీనివాస్, కోశాధికారి కోటపవన్ కుమార్, పాలక మండలి సభ్యులు కంది అశోక్, కైరంకొండ శంకర్, విడెం రమేష్, శిరందాను నరేందర్, గంజి నరేష్, గంజి ధనంజయ్, బాత్కు విజయ్ కుమార్, బూసం భాను చందర్ తదితరులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఘనంగా సన్మానించారు. అనంతరం సంఘం చార్గెట్ అకౌంటెంట్ వేదవ్యాస్, ఆడిటర్ జయసింహారెడ్డి, ఇంటర్నల్



ఆడిటర్ వెంకటేష్, మేనేజర్ బొల్ల లక్ష్మీ నారాయణ, అకౌంటెంట్లు శ్రీరామ్ రాజు, మార్కండేయ, జూనియర్ అకౌంటెంట్ వినోద్ తోపాటు దివంగత సంఘ వ్యవస్థాపక పాలకవర్గ సేవల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులకు శాలువాలు కప్పి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వినాయక పొదుపు సంఘం అధ్యక్షుడు ,మాజీ కౌన్సిలర్ పెంచే లక్ష్మీనారాయణ, లక్ష్మీ పొదుపు సంఘం అధ్యక్షుడు డి. రమేష్ ముదిరాజ్, మార్కండేయ పొదుపు సంఘం అధ్యక్షుడు గంజి వెంకటేష్ ముఖ్య సలహాదారుడు పెగడ సూర్య కిరణ్, పార్థసారథి పొదుపు సంఘం అధ్యక్షుడు సోమయ్య, శ్రీ అయ్యప్ప పొదుపు సంఘం అధ్యక్షులు సంకూరి జయప్రకాష్, శివ మార్కండేయ పొదుపు సంఘం అధ్యక్షుడు గోశిక నరసింహ, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పద్మశాలి పొదుపు సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంకం శ్రీనివాస్, అంకం గోపాల్ తోపాటు కాంగ్రెస్ నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, బిజెపి నాయకులు రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ నాట్యవిన్యాసాలతో జాతీయ నృత్యోత్సవం

**రవీంద్రభారతి, జూన్ 29 ప్రభాతవార్త :**
భారతీయ శాస్త్రీయ నృత్యాలు కూచిపూడి, భరతనాట్యం, కథక్, కథాకళి, ఒడిస్సీలతోపాటు అరుదైన బోర్తాల్, ధ్యుధిని కూడా జాతీయ నృత్యోత్సవంలో స్థానం పొందడం విశేషం. హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ సాంస్కృతిక సేవాసంస్థ సృజన ఆధ్వర్యంలో కోల్ ఇండియా సహకారంతో రెండురోజుల పాటు జాతీయ నృత్యోత్సవాలు నేత్రపర్వంగా జరిగాయి. ఇందులో ప్రత్యేకించి 12 నృత్యప్రక్రియలు అత్యంత అద్భుతంగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సభాకార్యక్రమంలో కోల్ ఇండియా ప్రతినిధి పి.ఎం.ప్రసాద్ మాట్లాడుతూఏ జాతి సమైక్యతకు కళలు, సాహిత్యం దోహదపడతా



కళాకారులతో ప్రసాద్, అంజనాచౌదరి, ముఖర్జీ, రమ్యానాయుడు తదితర అతిథులు

యన్నారు. సృజన నిర్వాహకురాలు అంజనాచౌదరి జాతీయ నృత్య ఉత్సవాలు ప్రతీయేటా తమ సంస్థ నిర్వహిస్తుందని, ఇందుకు సహకరించిన కోల్ ఇండియాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలబికామిత్ర, మౌహ ముఖర్జీ, రమ్యానాయుడు తదితరులు పాల్గొన్నారు. చివరిగా జాతీయ నృత్యోత్సవంలో ప్రదర్శనలిచ్చిన కళాకారులను ఘనంగా సత్కరించారు.

## అన్ని దానాల్లోకెల్ల అన్నదానం మహాగొప్పది

**సైఫాబాద్, జూన్ 29 ప్రభాతవార్త:** అన్ని దానాల్లోకెల్ల అన్నదానం మహా గొప్పదని, అన్నదానం చేసి పేదల ఆకలి మంటలను తీర్చాలని శ్రీకర సత్యసేవా సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది నూతి శ్రీకర్‌శర్మ చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల ఆకలి తీర్చడానికి అనేక సంక్షేమ పథకాలను చేపడుతున్నాయని, అలాగే వివిధ స్వచ్ఛంద సంస్థలు కూడా తోడ్పాటునందిస్తున్నాయని చెప్పారు. ఆషాడ మాసం బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని సమాఖ్య ఆధ్వర్యంలో సభ్యుడు మనిగండ్ల శ్రీనివాస్‌గుప్తా సహకారంతో ఆదివారం నాడిక్కడ ఆసుపత్రి ఎదుట రోగులకు అన్నదానం చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో ఎంతో మందికి ఒక్కపూట కడుపునిండా అన్నానికి నోచుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ఏదోక సందర్భంలో, ఉత్సవాలు, విందులు, పెళ్ళిళ్లు, జన్మదినోత్సవ వేడుకలు, పండుగలు సందర్భంగా పేదలకు అన్నదానం చేసి అదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పతనం అంచున పెట్టుబడిదారీ విధానం



-ప్రసంగిస్తున్న ప్రముఖ ఆర్థికవేత్త డి. పాపారావు

**చిక్కడపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:** పెట్టుబడిదారీ విధానపు పరిస్థితులు పతనం అంచున ఉన్నాయని ప్రముఖ ఆర్థికవేత్త డి. పాపారావు ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో విప్లవోద్యమ నేత, శ్రామిక వర్గ యోధుడు ప్రజాపందా రాష్ట్ర కార్యదర్శి డివి కృష్ణ 3వ వర్ధంతి సభ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే రమ అధ్యక్షతన జరిగింది. . సభలో రాష్ట్ర నాయకులు ఎం హన్మేష్, ఎస్ ఎల్ పద్మ, కె సూర్యం, ఎం కృష్ణ, వి ప్రభాకర్ , ,సదానందం ,బి రాము ,అశోక్, ఎం నరేందర్, నందిరామయ్య, రవి ,రామయ్య, రామకృష్ణ , ఆవుల వెంకటేశ్వర్లు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## మన్‌కీ బాత్ వీక్షించిన బిజెపి నేతలు



**అత్తాపూర్ జూన్ 29 ప్రభాతవార్త :** మన్ కీ బాత్ కార్యక్రమాన్ని ఆదివారం అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడలో డివిజన్ అధ్యక్షులు సుల్గే వెంకటేష్ ఆధ్వర్యంలో బిజెపి నేతలు కలిసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ వీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని దేశ ప్రజలు ప్రధాని నరేంద్రమోడీని విశ్వసిస్తున్నారని అన్నారు.రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి జెండా ఎగురడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో , మల్లారెడ్డి ,కొమరయ్య ,విజయ్ సుధాకర్ ,రాజశేఖర్ జి రాజు, రాము సతీష్, శ్రీకాంత్ చారి కిరణ్ చారి ప్రవీణ్ భరత్ సుధాకర్ రెడ్డి రవి వినోద్ హనుమంత్ రెడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఏఐ యుగంలో యువతకి చక్కటి ఉద్యోగ అవకాశాలు

**చిక్కడపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:** ఏఐ యుగంలో యువతకి చక్కటి ఉద్యోగ అవకాశాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం, ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పరిశ్రమలు, విద్యా సంస్థలు కలిసి పనిచేస్తున్న విధానం ఎంతో గొప్పగా ఉందని ప్రముఖ సంఘసేవకుడు, నెక్స్ట్ వేవ్ ఎన్ఐఏటి సహవ్యవస్థాపకుడు రాహుల్ అత్తులూరి వివరించారు. టెక్ విద్యా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న తనకు వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ లో ప్రసంగించే అరుదైన గౌరవం లభించడం గర్వంగా ఉందన్నారు. అధునాతన టెక్నాలజీలతో వేగంగా మారిపోతున్న జాబ్ మార్కెట్‌లో, ముఖ్యంగా ఏజెంటిక్ ఏఐ వల్ల ఎంట్రీలెవల్ ఉద్యోగాలపై పడుతున్న ప్రభావం గురించి, యువతకు కొత్త అవకాశాలు ఎలా సృష్టించాలనే విషయంపై ఆయన ప్రసంగించారు. తెలంగాణలోని రామగుండానికి చెందిన తాను దేశ విద్యా రంగాన్ని టెక్నాలజీతో మెరుగుపరుస్తున్న ప్రముఖ నాయకులలో ఒకరిగా ఎదగడం జరిగిందని, ఎంతో మంది తెలుగు రాష్ట్రాల యువతకు ప్రేరణగా నిలవడం జరిగిందన్నారు. చైనా లోని టియాన్జిన్ లో ఆన్యువల్ మీటింగ్ ఆఫ్ ది నూచాంపియన్స్‌కి రాహుల్ ని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఆహ్వానించింది. ఈ సందర్భంగా ప్రసంగించారు. దేశ జనాభాలో 60 శాతం మంది యువతేనని, ఇది రెండు వైపులా పదును ఉన్న ఖడ్గం లాంటిదని, వీరి ప్రతిభను చక్కటి మార్గంలో మలిచితే, ఇది ఒక పెద్ద వరం. లేదా అవకాశాన్ని వదిలేసినట్లైతే ఒక పెద్ద భారంగా మారుతుంది," అని రాహుల్ పేర్కొన్నారు. విద్యలో ఏఐ పాత్ర గురించి మాట్లాడుతూ, "విద్యార్థులు ఏఐని ఏఐ సహాయంతోనే నేర్చుకోవాలి. కంపెనీలు తమకు కావలసిన నైపుణ్యాలను స్పష్టంగా వెల్లడించాలి. ఇలా చెయ్యడంతో విద్యార్థులు రాబోయే ఉద్యోగ అవసరాలకు అనుగుణంగా తయారవుతారు" అని అన్నారు.

## కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్,పెన్షనర్ల సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం

**చిక్కడపల్లి, జూన్ 29 ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్,పెన్షనర్లకు రావలసిన పి.ఆర్.సి, పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలు,ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జూలై 1న రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించబోతున్నట్లు తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. యాదనాయక్ తెలిపారు. తెలంగాణ లోని యావత్ ఉద్యోగ,ఉపాధ్యాయ, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్,పెన్షనర్‌లందరు హాజరుకావాలన్నారు. పి.ఆర్.సిని, 51 ఫిట్మెంట్ తో వెంటనే ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న ఐదు డి.ఎలను వెంటనే ప్రకటించి అమలు చేయాలని, పెండింగ్ బిల్లులు అన్నింటిని వెంటనే చెల్లించాలని,ఇతర అన్ని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జరగబోవు రౌండ్ టేబుల్ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని యూనియన్స్,అసోసియేషన్ల బాధ్యులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో అందరి అభిప్రాయాల మేరకు భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక ప్రకటించడం జరుగుతుందన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి..

**మూసాపేట్, జూన్ 29, ప్రభాతవార్త**

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బోడుప్పల్ రాజీవ్ నగర్‌కు చెందిన పాడియా తిరుపతయ్య కుమారుడు పి సురేష్ (24) ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. కూకట్‌పల్లి ఫ్రెండ్స్ వద్దకు వెళ్ళి షాపింగ్ చేసుకుని వస్తానని శనివారం సాయంత్రం 4 గంటలకు బోడుప్పల్ నుంచి బయలు దేరాడు. రాత్రి 10 గంటలకు లేట్ అవ్వడంతో రాత్రి ఫ్రెండ్స్ వద్ద పండుకొని ఉదయం వస్తానని తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పాడు. తెల్లవారుజామున 4 గంటలకు వస్తున్నానని తల్లిదండ్రులకు చెప్పి బయలుదేరాడు. 5 గంటలకు కూకట్‌పల్లి పోలీసులు సురేష్ తల్లిదండ్రులకు ఫోన్ చేసి కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వద్ద మెట్రో పిల్లర్ నెంబర్ 839 వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో చనిపోయాడని చెప్పారు. పోలీసుల సమాచారంతో తాము వచ్చేసరికి 108 అంబులెన్స్ వచ్చి పరీక్షించి చనిపోయినట్లు తెలిపారని సురేష్ తల్లిదండ్రులు తెలిపారు. సురేష్ ఆక్టివ్ పై కూకట్‌పల్లి నుంచి బాలానగర్ వైపు వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం వచ్చి ఢీ కొట్టడంతో చనిపోయాడు. మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించి, మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.